VISALAANDHRA, VIJAYAWADA—Phone No. 376

రిజిష్టర్డు నెం. 6097. 4 పేజీలు : ఒక అణా

"ఫర్ ఎ లాస్టింగ్ పీస్
ఫర్ ఎ పీపుల్సు డెమోక్రసీ"

[ప్రపంచంలోని 19 భాషలలో ప్రతివారం వెలువడే కొమిన్‌ఫారం పత్రిక]

ఇంగ్లీషు. ప్రతి సం॥రం చందా 4 రూపాయలు మాత్రమే.

ఈ క్రింది అడ్రసుకు చందా పంపితే సరాసరి బుఖారెస్టునగరం నుండి మీకు పోస్టు చేయబడుతుంది.

పీపుల్సు పబ్లిషింగ్ హౌస్ లిమిటెడ్, బొంబాయి - 4

విశాలాంధ్ర

సంపుటి 2 ★ విజయవాడ : మంగళవారం; జూన్ 16, 1953 ★ సంచిక 90

కాంబోడియా మహారాజు పలాయనం

పారిస్, జూన్ 15

కాంబోడియా మహారాజు నిన్నరాత్రి పారిపోయి పొరుగుదేశం అయిన థాయిలాండులో తలదాచుకొంటున్నట్లు కాంబోడియా రాజధాని నుంచి వార్త వచ్చింది.

రాజుగారు పలాయనం చేసేముందు ప్రధానమంత్రికి సర్వాధికారాలు అప్పజెప్పారు. తాను పలాయనం చేయడాన్ని బట్టి తన స్వదేశంలో తాను ఎటువంటి దుస్థితిలో బ కవలసివస్తోందో తెలుస్తుందని, ప్రేంచివారు తనకు స్వతంత్రాధికారం యివ్వకుండా జాప్యం చేస్తూండడంవల్ల గత్యంతరంలేక పారిపోవలసి వచ్చిందని ఆయన ఒక ప్రకటన చేశాడు.

'ప్రజలకు సుఖజీవనాన్ని కల్పించే విశాలాంధ్రకోసం పోరాడాలి'

ఆంధ్రరాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ మహాసభలో శ్రీగోపాలన్ ఉద్బోధ

40 వేలమంది ప్రజలు హాజరైన సభలో నాయకుల ప్రసంగాలు

["విశాలాంధ్ర" ప్రత్యేక విలేఖరి]

తణుకు, జూన్ 14

"ఆంధ్రులు విశాలాంధ్రకొరకు పోరాడాలి. నవనైజాలోవలె నిరుద్యోగాన్ని, కరువు కాటకాలను పరిష్కరించగలిగి ప్రజలకు సుఖజీవనాన్ని కల్పించే విశాలాంధ్రను ఏర్పరచాలి. ఆంధ్రప్రజల పోరాటాలు ఇతరరాష్ట్రాల ప్రజలకు ఆదర్శప్రాయం కాగలవు" అంటూ ప్రజాసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ నేటిరాత్రి ఇక్కడ ఆంధ్ర రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ మహాసభ సందర్భంలో జరిగిన బహిరంగసభలో ఉద్ఘాటించారు.



అయిదవ ఆంధ్రరాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ మహాసభ సందర్భంలో బహిరంగసభ రాత్రి 8-30 గంటలకు మృత్యుంజయనగర్‌లో ప్రారంభమైంది.

ప్రజల హర్షధ్వానాలమధ్య ఉద్దరాజు రామంగారు ఆహ్వానసంఘం తరఫున విశాలాంధ్ర కమ్యూనిస్టు నాయకులైన పుచ్చలపల్లి సుందరయ్యగారిని సభకు అధ్యక్షత వహించవలసిందిగా కోరారు. సభకు 40 వేల మంది ప్రజలు హాజరయ్యారు. వీరిలో 5, 6 వేలమంది స్త్రీలున్నారు. కమ్యూనిస్టు నాయకులు శ్రీ చండ్ర రాజేశ్వరరావు, మాకినేని బసవపున్నయ్య, ఎ. కె. గోపాలన్, నాగిరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, భీమిరెడ్డి నరసింహారెడ్డి, యం. ఆర్. వెంకట్రామన్, బి. శ్రీనివాసరావు, రామచంద్ర మిశ్రా (ఒరిస్సా) గార్లు వేదికమీద ఆసీనులయ్యారు.

సభా ప్రారంభంలో తెలంగాణా ప్రతినిధులు శ్రీమతి స్వరాజ్యం, కట్టి కొండ నాగేశ్వరరావు ఇంకా యితరులు కలిసిపాడిన పాటలు ప్రజలను ఎంతో ఉత్తేజపరిచాయి.

"ఎండలో వానలో ఎన్నాళ్లున్నా కష్టాలు పోలేదా?" అనే భావం గల ఒకపాటను భద్రాచలం ఏజన్సీప్రాంతం నుండి వచ్చిన శ్రీ పుష్పా సూర్యనారాయణ పాడారు.

శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యగారు ప్రజాసభలో ప్రతిపక్ష నాయకులైన శ్రీ ఎ. కె. గోపాలన్‌ను సభికులకు ఎరుక పరచారు. తరువాత మిగతా ప్రముఖులకుకూడా పరిచయం చేయబడ్డారు.

శ్రీ గోపాలన్ మాట్లాడడానికి లేవగానే కొంతమంది తెలుగులో మాట్లాడాలని కోరగా సభికులను సంతృప్తి పరచడానికిగాను కొద్దిసేపు పట్టారాని తెలుగులో ప్రసంగించారు. "నాకు నవన్నమెంటు జైలులో పెట్టడంవల్ల నాకు కలిగిన లాభమేమంటే మీ నాయకులతో కలిసి కొద్దిగా తెలుగు నేర్చుకోడానికి తోడ్పడిందనీ, త్వరలో తెలుగు బాగా రాదనీ, మాట్లాడగా ప్రజలు అర్థం చేసుకోలేకపోవచ్చు" గోపాలన్‌గారు సభికుల నవ్వుల మధ్య ప్రసంగించారు.

మృతవీరుల త్యాగం

గోపాలన్ తన ఉపన్యాసాన్ని యింగ్లీషులో కొనసాగిస్తూ యిలా అన్నారు:

"మృత్యుంజయుడు, నర్రా అంజనేయుల వంటి మృతవీరులు స్వాతంత్ర్యం కోసం, ప్రజాస్వామ్యం కోసం పనిచేసిన పవిత్ర ఆంధ్రభూమిలో వుండటానికి సంతోషిస్తున్నాను. వాయుపోయినవారిశ్యాగం ఊరికే పోలేదు. రాష్ట్రంకొరకు సాగిన పోరాటంలోను రైతాంగ పోరాటాల్లోను ఆదర్శమైన వీరోచిత పోరాటాలను ఆంధ్రదేశం నడప గలుగుతున్నది

ప్రజాస్వామ్య శక్తులన్నిటినీ ఐక్యపరచని ప్రజా వ్యతిరేక పాలకవీలను అవలంబిస్తూన్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి, మీరు ఆంధ్రరాష్ట్రాన్ని సాధించారు. ఆంధ్రరాష్ట్ర పోరాటంలో ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములుగారికి జోహారు లర్పిస్తున్నాను.

నేను సోవియట్, చైనాలో పర్యటిస్తున్న కాలంలో కూడ నన్ను ఆంధ్రదేశాన్ని గూర్చి తెలంగాణా పోరాటాన్ని గూర్చి అడిగారు. ఆంధ్రుల కీర్తి యీఒక్కదేశానికి చెందిందేగాదు. మీరు తెలంగాణాకు దగ్గరలో వున్నారా అని అడిగారు. తెలంగాణా కీర్తిని నేనప్పుడు అర్థం చేసుకోగలిగాను. ఇటువంటి ఖ్యాతిని సాధించిన పోరాటాల్లో ప్రాణాలర్పించిన మృతవీరులకు నా జోహార్లు.

నేను గతసారి ఆంధ్రదేశం పర్యటించినప్పుడు స్వాతంత్ర్యపోరాటంలో భర్తలను కోల్పోయిన భార్యలను, బిడ్డలను కోల్పోయిన తల్లులను సందర్శించాను. నేను మృతవీరులకు మరోసారి జోహారులర్పిస్తున్నాను. భాషాప్రయుక్త రాష్ట్ర సాధనలో మీరు భారతదేశానికి మార్గదర్శకులయ్యారు.

నేను చైనా, సోవియట్ యూనియన్‌లు పర్యటించి కళ్ళార పరిస్థితులను చూచాను. సోవియట్‌లో నిరుద్యోగం మాటే తలపెట్టడానికి వీలులేదు. చైనా కూడ కొద్దికాలంలోనే నిరుద్యోగాన్ని నిర్మూలించింది.

సోవియట్‌లో నిరుద్యోగ నిర్మూలన

ఈ దేశాలు నిరుద్యోగాన్నెలా పరిష్కరించ గలిగాయి? ప్రజల సాంస్కృతిక, భౌతిక అవసరాలను సంతృప్తి పరచడమే అక్కడి ప్రభుత్వాల లక్ష్యం. యే టేటా కొత్త హైడ్రాలిక్సు, సినిమాహాళ్ళు, హాస్టళ్ళు నిర్మించబడుతున్నాయి. ఆ దేశాల్లో గురుశాపేక్షతో సాగించబడే దోపిడీ విధానం అమల్లోలేదు. సోవియట్ యూనియన్‌లో ప్రజల జీవన ప్రమాణస్థాయి ఎలావుంది? అక్కడ ప్రజలకు ఉచిత వైద్యం లభిస్తుంది మన దేశంలోలాగా మందులకు, డాక్టర్లకు ఖర్చుపెట్టాల్సినపని లేదు.

ఇక్కడ కొంతమంది సోవియట్‌లో బూట్లు ఖరీదు రు 300 లు అవుతూందనీ, ప్రజలకు డబ్బు మిగలదనీ దుష్ప్రచారం జరుపుతున్నారు. నేను రెండు మూడు కార్మిక, రైతు కుటుంబాలను వారి ఆదాయ వ్యయాలను గూర్చి లెక్కలు అడిగి తెలుసుకున్నా. వారు అనేకవేల రూబుళ్ళు ఆదాయం మిగుల్చుకోగలుగుతున్నారని తేలింది.

ఇక్కడ డాక్టర్లు వేలాది ప్రజలకు వైద్యం చేయాలి. సోవియట్‌లో పది మందికి ఒక డాక్టరున్నాడు. తీవ్రమైన వ్యాధులున్నప్పుడు ఒకరోగికి ఒక డాక్టరు ప్రత్యేకించబడతాడు. ఒక్క మాస్కో హాస్పిటలులోనే 5 వేల డాక్టర్లు, 10 వేలమంది నర్సులున్నారు ఇటీవలనే విముక్తిపొందిన సవదైనా రిపబ్లిక్‌లో కూడ ప్రజలకు వైద్యసౌకర్యం విరివిగా లభించుతున్నది.

పదవ తరగతివరకు విద్యాభ్యాసం ఉచితం. విద్యాబోధన ఉచితం. విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు యివ్వబడుతాయి. అక్కడ యింటిఅద్దెకూడ చాలస్వల్పం.

కొనుగోలు శక్తి హెచ్చు

అందువల్ల ప్రజలకు యితర సుఖాల కొరకు తిండి, బట్టవగైరాలకు ఎక్కువగా ఖర్చుపెట్టుకోడానికి డబ్బు మిగులుతుంది. వారి కొనుగోలు శక్తి హెచ్చుగా వుందని డాక్టరు కుమారప్ప వంటివారే అంగీకరించారు.

సోవియట్ యూనియన్, చైనాలలో పాపులలో ఏదైనా కొనుక్కోడానికి వెళ్ళితే లోనికి వెళ్ళడం చాల కష్టం. కొంచెం బలంగా వున్నవాళ్ళు మాత్రమే లోనికి చొరబడగలుగుతారు. అక్కడ పుస్తకాలు కూడ చాలచౌక.

(మిగతా 4 వ పేజీలో)

రోజెన్‌బర్గు దంపతుల ప్రాణరక్షణకై ప్రదర్శనలు

ఇంగ్లండు, అమెరికాలలో

వాషింగ్‌టన్, జూన్ 14

రోజెన్‌బర్గు దంపతుల మరణశిక్షను రద్దుచేయాలని కోరుతూ వేలకొలది ప్రజలు ప్రభుత్వ కార్యాలయం ముందు ప్రదర్శనలు జరిపారు.

గురువారంనాడే వారికి సింగ్ సింగ్ జైలులో విద్యుత్ప్రహారం ద్వారా మరణశిక్ష నమలుపరుస్తారు. వారి వివాహ వార్షికదినం కూడా ఆనాడే

మరణశిక్ష నిలుపుదల చేయాలని దేశిన విజ్ఞప్తిపై తీర్పును రేపు సుప్రీంకోర్టు తెలియజేస్తుంది.

లండన్‌లో బ్రహ్మాండమైన ప్రదర్శనలు

లండన్, జూన్ 14

నేడు అమెరికా రాయబారకార్యాలయం ముందు రోజెన్‌బర్గు దంపతుల మరణశిక్షను నిరసనగా వేలాది ప్రజలు బారులు దీరి బ్రహ్మాండమైన ప్రదర్శన చేశారు.

కమ్యూనిజం మీద కారాలు మిరియాలు నూరడంలో ఘటికురైన మెకార్థీ కమ్యూనిస్టు గ్రంథాలయాన్ని ధ్వంసంచేయాలని సూచించినందుకు అమెరికా అధ్యక్షుడు ఐసన్‌హోవరు తీవ్రంగా విమర్శించాడు.

సోవియటు-యుగోస్లావియా దౌత్యవ్యవహారాలు

పారిస్ (ఇన్ఫర్మేషన్), జూన్ 14

సోవియటు యూనియన్, యుగోస్లావియా, ఉభయదేశాలూ రాయబార దూతలను (ఎన్వాయ్) నియమించడానికి నిశ్చయించినట్లు మార్షల్ టిటో నేడు తెలియజేశాడు.

ఒక ప్రజా ప్రదర్శనంముందు ఉపన్యసిస్తూ టిటో ఇలా అన్నాడు. "సోవియటు యూనియన్ తమ రాయబార దూతనుపంపదలచుకొన్నట్లు మాకు తెలియజేసింది."

సోవియట్ యూనియన్‌తో మామూలు దౌత్య వ్యవహారాలు కొనసాగించుకోవాలని యుగోస్లావియా అభిమతం గనుక, పరస్పరం రాయబార దూతలను నియమించడానికి తాము సిద్ధమేనని టిటో అన్నాడు.

కమ్యూనిస్టు దేశాలతో యుగోస్లావియా విడిపోయాక, ప్రభుత్వ ప్రతినిధి (చార్జిడి ఎఫైర్స్) మాత్రమే ఉంటూ వచ్చాడు.

నేపాళీ కాంగ్రెస్ నాయకుల అరెస్టు

విరాట్‌నగరంలో పన్నుల నిరాకరణ ఉద్యమం

పాట్నా, జూన్ 14

నేపాళీ కాంగ్రెసు నాయకుడు శ్రీ గిరిజా ప్రసాద్ కొయిరాలాను, మరి పలుగురు ప్రముఖ కాంగ్రెసు కార్యకర్తలను నిన్నరాత్రి పోలీసులు విరాట నగర్‌లో అరెస్టుచేశారు. వీరు విరాట నగర్‌లో పన్నుల నిరాకరణ ఉద్యమాన్ని నడిపిస్తున్నారు. ఈ ఉద్యమ సందర్భంలోనే అరెస్టు చేయబడ్డారు అని నేపాల్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఉపాధ్యాయ ఒక ప్రకటన చేశారు.

ప్రజలు శాంతియుతంగా అహింసాత్మకంగా సత్యాగ్రహం సాగిస్తూవుంటే వారిని చీకాకు పరిచేందుకు నేపాళీ ప్రభుత్వం సేనలను రావించిందని శ్రీ ఉపాధ్యాయ అంటున్నారు.

నేపాలురాజు సలహాదారు జనరల్ సురేంద్రబహదూర్, సర్వసేనాధిపతి జనరల్ కృష్ణ మంషీర్ ఉభయులూ ప్రస్తుతం విరాటనగర్‌లోనే వున్నారు. ఇప్పటికే ఇక్కడికి పెద్ద పటాలం వున్నా ఖాట్మండునుంచి అదనంగా విమానాలమీద మరికొంతసేన వచ్చి దిగింది.

విరాటనగర జిల్లాలో పన్నులు చేస్తూన్న పన్నులలో నాల్గవవంతు ఆ జిల్లా అభివృద్ధికి వినియోగించాలని సత్యాగ్రహులు కోరుతున్నారు. అలాగే కరువువాతపడిన హోరాప్రాంతంలో శిస్తు రెమిషను ఇప్పించాలనీ, ధాన్యం బ్యాంకులు తెరిచి రైతులకు గింజలు అప్పు యివ్వాలని కూడా కోరుతున్నారు.

రాష్ట్రకమ్యూనిస్టుపార్టీ సభ ఉజ్వల దృశ్యాలు

తణుకు, జూన్ 14

ఆంధ్ర కమ్యూనిస్టుపార్టీ 5 వ మహాసభ సందర్భంలో ఏర్పరచబడిన బహిరంగసభ లేపనగానే జిల్లా అంతటినుండి తూర్పుగోదావరి, కృష్ణా జిల్లా సరిహద్దు తాలూకాలనుండి ప్రజలు తండోపతండాలుగ రాసాగారు. తణుకువచ్చే ప్రతి రైలు, ప్రతి మోటారు మహాసభకు వచ్చే శ్రేష్ఠులతో కిటకిటలాడిపోయాయి. బండ్లు కట్టుకొనివచ్చి పట్టణంలో ఏమాత్రం ఖాళీప్రదేశాలున్నా అక్కడ బస్సు విప్పుకొని వంటలుచేసుకొని స్త్రీపురుషులు, పిల్లలు సభకోసం వేచి కూర్చున్నారు. పట్టణంలో ఉదయం నుండి ఏవీధి చూసినా ప్రజలతో నిండిపోయింది.

కమ్యూనిస్టు నాయకులను చూడాలనే ప్రజల అభిలాషను తీర్చడానికి ప్రతినిధుల సమావేశంనుండి భోజనశాలనుండి అనేకసార్లు వివిధప్రాంతాల ప్రతినిధులు, నాయకులు బయటకురావలసి వచ్చేది. ప్రతినిధుల సమావేశం నుండి భోజనశాలకు పోయే దోవలో ఇరువైపులా చేరిన ప్రజలు నిలబడి ఎంతో ఆసక్తితో ప్రతినిధులను ఏ జిల్లా నుండి వచ్చిందీ అడిగి తెలుసుకుని మరీ వదలిపెట్టేవారు.

ఊరేగింపు

ఊరేగింపు మధ్యాహ్నం 3½ గంటలకు మృత్యుంజయనగర్‌నుండి ప్రారంభమైంది. వేలాది ఎర్రజండాలు రెపరెపలాడుతూంటే ఆంధ్రకమ్యూనిస్టు పార్టీకి జై, మృతవీరులకు జై, అనే నినాదాలు మిన్నుముట్టుతూంటే ఒక మైలుపొడుగున ఊరేగింపుసాగింది. ఏజిల్లానుండివచ్చిన ప్రతినిధులు ఆజిల్లాల పేర్లుగల బ్యానర్లు పట్టుకుని ఊరేగింపు అగ్రభాగంలోనిలబ్బన్నారు. ఆతరువాత వలంటీర్లు, స్త్రీలు, ఆతర్వాత వేలాది ప్రజలతో పురవీధులగుండా ఊరేగింపు సాగింది. తెలంగాణా ప్రతినిధులు కనబడినపుడల్లా ఊరేగింపుకిరుపక్కలా వున్న ప్రజలు హర్షధ్వానాలతో తమ ఉత్సాహాన్ని, అభిమానాన్ని ప్రకటించారు.

ఊరేగింపు తిరిగివచ్చిన అనంతరం మృత్యుంజయనగర్‌లో ఎత్తిన జండా వేదికవద్ద వలంటీర్లు, ప్రతినిధులు నిలబడి ఎర్రజెండాకు జేజేలు అర్పించారు.

ప్రజా సోషలిస్టుపార్టీ కన్వెన్షన్

చేరుల్ (మధ్యప్రదేశ్) జూన్ 14

పెట్టుబడిదారీ విధానం పాతబైపోయిందనీ భారతదేశం "కమ్యూనిస్టు సామ్రాజ్యవాద తత్వానికి"కి లోనుగాకుండా జాగరూకత వహించాలనీ కాబట్టి మిగిలిన మార్గములన్నీ "ప్రజాతంత్రానికి" కట్టుబడ్డ "సోషలిజం" ఒక్కటేననీ ఆచార్య కృపలానీ నేడిక్కడ ప్రజా సోషలిస్టుపార్టీ ప్రత్యేక కన్వెన్షన్‌లో ప్రసంగిస్తు అన్నారు.

శ్రీ కృపలానీ అధ్యక్షోపన్యాసానంతరం కార్యదర్శి అశోకమెహతా తమ నివేదికను సమర్పించారు. (ఈ రెంటి సారాంశాన్ని నిన్ననే పాఠకులకు అందించాం. సం॥)

సమావేశానికి దేశం నలుమూలల నుంచీ సుమారు 250 మంది ప్రతినిధులు వచ్చారు. మొన్న మొన్ననే ఈ పార్టీలో లీనం అయిన సుభాస్ పక్ష ఫార్వర్డ్‌బ్లాకు నాయకులు శ్రీ రాయికర్, ప్రొఫెసర్ సుమేరుసింగ్‌కూడా సమావేశానికి వచ్చారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ, డా॥ రామమనోహరలోహియా, టంకటూరి ప్రకాశంపంతులు, పురుషోత్తంటాండన్ త్రికందాస్, డా॥ యస్. సి. జెనర్జీ, డా॥ కె. బి. మీనన్ ప్రభృతులు సమావేశానికి హాజరైన వారిలో ప్రముఖులు. మీరు కాక పార్టీ కార్యవర్గ సభ్యులు కూడా పాల్గొంటున్నారు.

రక్షణశాఖ ఉద్యోగుల సమ్మె నిర్ణయం

కలకత్తా, జూన్ 14

పశ్చిమబంగాల్‌లో 22 వేల మంది రక్షణశాఖ ఉద్యోగులలో నూటికి 85 వంతులమంది జూన్ 20 వ తారీఖున సాయంగా సమ్మెచేయాలని బ్యాలట్ ద్వారా నిర్ణయించారని ఇక్కడ డ్రేడ్ యూనియన్ వర్గాలవారన్నారు. సమ్మె బ్యాలట్ వారంరోజుల కాలంలో తీసుకోబడింది.

మూడు రక్షణశాఖ ఉద్యోగుల సంఘాలు సంయుక్తంగా కలవటంవలన ఏర్పడ్డ అఖిల భారత రక్షణశాఖ ఉద్యోగుల ఫెడరేషన్ ఈ రాష్ట్రంలో సమ్మె తేదీని నిర్ణయించింది.

రక్షణచిహ్నంగా ఆయుధాలని, కళ్యాణ్ అలా కమిటీ రిపోర్టు అమలు పరచాలని మీరు కోరుతున్నారు.

మదనపల్లెవద్ద రైలు ప్రమాదంలో 64 రి మృతి

తక్షణమే 56 గురు, దారిలో ఇద్దరు, ఆస్పత్రిలో 6 గురు

అహుతైనట్లు అధికారుల ప్రకటన

రైళ్ళ రాకపోకలు త్వరలోనే యథాస్థితికి రానున్నట్లు వెల్లడి

మద్రాసు, జూన్ 15

ధర్మవరం పాకాలలైనుమీద మదనపల్లి సమీపాన మొన్నరాత్రిజరిగిన రైలుప్రమాదంలో 64గురు మరణించినట్లు ఆ రైల్వేఅధికారులు నేడొక ప్రకటనచేశారు. ఇందులో 56గురి శవాలను రైలుపెట్టెల కిందనుంచితీశారు. గాయపడిన వారిని ఆస్పత్రికి కొనిపోతూండగా ఇద్దరు దారిలో మరణించారు. ఆరుగురు మదనపల్లి ఆస్పత్రిలో మరణించారు.

ఒక్క యింజను ఒక గుడ్సుపెట్టె గురిలోనూ ఆరుగురు నేడు మరణించారు.

మిగతా పెట్టెలన్నింటినీ నేటి మధ్యాహ్నానికి తీసివేశారు. అందుకని ఈ మరణించినవారి సంఖ్య పెరగవచ్చునని అధికారులంటున్నారు. మిగతా పెట్టెల్ని కూడా యీ సాయంత్రానికి తీసివేస్తారు.

సాయంత్రం ఆరుగంటలనుంచీ రైళ్ళ రాకపోకలు యథాప్రకారం సాగుతాయనికూడా అధికారులు అనిస్తున్నారు.

దక్షిణ రైల్వే జనరల్ మేనేజరు శ్రీ టి. ఎ. జోసెఫ్ ప్రమాద స్థలాన్ని ఆస్పత్రులను సందర్శించి నిన్నరాత్రి మద్రాసుకు తిరిగి వచ్చారు. మదనపల్లి కదిరి ఆస్పత్రులలో చేర్చబడ్డ వారి సంఖ్య 70 వరకూ వుంటుందని ఆయన అంటున్నారు. నిన్న తాను ఆస్పత్రి నుంచి బయలుదేరేసమయానికి ఇందులో ఎనమండుగురి పరిస్థితి ప్రమాదకరంగా వుందని ఆయన చెప్పారు. ఆ ఎనమండుగురు ఈ దక్షిణరైల్వేలో ఎన్నో ప్రమాదాలు జరిగాయి. కాని ఇంతి దారుణమైన ప్రమాదం ఎన్నడూ జరగలేదు. ఈ ప్రమాదం వార్త అధికారుల కందగానే అదేరోజు చిన్న ప్రమాదం అయి వుంటుందని భరోసాతో అక్కడకు బయలుదేరి వెళ్ళారు. కాని తీరా ఆ భయంకర దృశ్యాన్ని చూసాక తర్వాత, బయటకు తీయబడుతున్న శవాలనుకన్నతరువాత, అధికారులంతా ఒక్కసారి కంపించి పోయారు.

ప్రమాదం రాత్రి పదకొండు గంటలకు జరిగినా ఆ వార్త ఉదయానికగాని మద్రాసు చేరలేదు. టెలిఫోను సౌకర్యాలు వగైరాలు లేకపోవడమే యీ ఆలస్యానికి కారణం. గూడ్సు బండిలో ప్రయాణంచేస్తూ బతికి బయటపడ్డ ఒక రైల్వే ఉద్యోగి సమీపానగల స్టేషనుకు నడిచివెళ్ళి తొలుదొల్తగా ఈ దుర్వార్తను వినిపించాడు. కాని ఈ స్టేషనుకూ హెడ్ క్వార్టర్సుకూ టెలిఫోను సంబంధాలు లేకపోవడం వల్ల యీ భోగట్టాను టెలిగ్రాం ద్వారా పంపించవలసివచ్చింది. ఇలాగ జోంకతిరుగుడుగా సమాచారం తెల్లవారేవరకికాని మద్రాసు చేరలేదు.

తొలివార్తలు

ప్రమాదం సంభవించిన సమయంలో ఆకాశమంతా దట్టంగా మబ్బులు కమ్మి వర్షం కురుస్తోంది. రెండురైళ్ళు కిక్కిరిసి యింజన్లవద్దవున్న జైళ్ళ గట్లు పైళ్ళకు సుగ్గుపట్టు అయిపోయాయి. ఇంతివరకు వారికేవాలుకూడా కానరావడంలేదు.

ప్రమాదంలో కొద్ది గాయాలతో బ్రతికి బయటపడ్డ క్షిష్టప్పఅనే ఆతడు పి. టి. ఐ విలేఖరి కలుసుకొనగా ప్రమాదాన్నిగురించి యిలా వివరించాడు:

"మొదట పెద్దమెరుపు మెరసినట్లు అయింది. ఆ తర్వాత చెవులు చిల్లులు పడేట్లు ఉరుములాంటి శబ్దంవినిపించింది. నరుక్షణంలో నేను రైలుపెట్టెలోంచి బయటకు విసిరివేయబడ్డాను."

పి. టి. ఐ విలేఖరి ఇంకా యిలా వర్ణిస్తున్నారు:

ప్రమాదదృశ్యం మహాభయంకరంగా వుంది. కాదుసీకటిలో కొద్దిగాయాలతో బయటపడిన ప్రయాణీకులపైకి తొలుపీపాలు దొర్లుకుంటూవచ్చి పరిస్థితిని మరీ భీకరం చేశాయి.

ఒక గూడ్సుబండి తలుపులుతెరుచుకొని అందులోంచి ఆరు ఎద్దులు తల వెంట్రుకవాసిలో బతికిబయటపడ్డాయి. తారు పీపాలకుతోడు ఆవికూడా గాయాలుపడి వున్న ప్రయాణీకుల మధ్య గెంతులువేయ సాగాయి. కాని అదృష్టవశాత్తు అవి యెవరికీ హాని చేయలేదు. ఇంతకీ విచిత్రమైన విషయం మరొకటి వున్నది: ఒకతల్లి, పాలుతాగుతూన్న పిల్ల సురక్షితంగా బ్రతికి బయటపడ్డారు.

రైలుపెట్టెలన్నీ తుక్కుతుక్కయిపోవడంవల్ల పెట్టెకింద ఇంకా ఎన్ని శవాలున్నాయో తెలియరావడంలేదు. బయటపడిన శవాలుకూడా ఆనవాలు పట్టడానికి వీలులేనంతగా చితికి పిన్నాభిన్నమైపోయి వున్నాయి. అయితే మొత్తం నందరుగురు మరణించినట్లు వారని అనుకుంటున్నారు.

తుప్పు పట్టిన పట్టాలు వగైరాలను తీయడంకోసం రైల్వే అధికారులు క్రేనులు వగైరాలు పంపుతున్నారు. ఇటీవలనే రైల్వేవారు తెప్పించిన పనుతున్నల క్రేనును కూడా పంపుతున్నారు.

ఆపార్శ్వపు జనసంచారానికి తోడు ధన నష్టంకూడా చాలా వుంటుందని అంచనా వేస్తున్నారు. సుమారు రెండు లక్షల విలువగల గూడ్సు సరుకు భస్మం అయివుంటుందని అంటున్నారు.

గాయపడ్డవారిని కదిరి, మదనపల్లి చిత్తూరు ఆస్పత్రులకు అధికారులు పంపించారు.

మరణించిన అభాగ్యులలో కొంతమంది రంజాను పండుగకు కలవు మీద ఇళ్ళకు పోతూన్న గ్యాంగు కూలీలు కూడా వున్నారు.

శ్రీ విశ్వనాథరెడ్డి ప్రకటన

పార్లమెంటు సభ్యులు శ్రీ విశ్వనాథరెడ్డి ప్రమాదం జరిగిన స్థలానికి వెళ్లివచ్చి "మెల్లిగా ప్రయాణం చేసే రైళ్ళవల్ల ఇంత దారుణ ప్రాణనష్టం" వాటిల్లినందుకు తమ ఆశ్చర్యాన్ని వెలిబుచ్చారు. వెంటనే యీ సంఘటనపై బహిరంగ విచారణ జరిగించాలని కోరుతూ, అయన ఒక ప్రకటన చేశారు.

ఈ ప్రమాదం వల్ల రెండే రెండు గుడ్సు వాగన్లు తప్ప మిగిలినవన్నీ తుక్కుతుక్కయిపోయాయి. రైల్వే ఇన్‌స్పెక్టరు నేటి ఉదయం విచారణ ప్రారంభించారు.

ఇటీవల పార్లమెంటులో జరిగిన అర్థమంత్రి వ్యతిరేక ఉద్యమానికి మూలకేంద్రంగా తీసుకొనే నిమిత్తం పార్టీలు ప్రభుత్వం ఖర్చులో ఒక విలువైన సంఖ్యను నియమించవలసివున్నది.

దుర్గా విలాస్
మిలిటరీ భోజన హోటల్
గవర్నరుపేట సెంటర్, విజయవాడ-2

"భావప్రకటనా స్వాతంత్ర్యం మన జన్మహక్కు. దానికి రాజ్యాంగం సంపూర్ణంగా అభయమిచ్చే వరకు విశ్రమించము"

విశాలాంధ్ర

16-6-53 మంగళవారం

ఘోర విపత్తు

ధర్మవరం–పాకాల లైనులో ములకలచెర్వు – బట్టలాపురం మధ్య ఘోరమైన రైలు ప్రమాదం జరిగింది. పాసెంజర్ గూడ్సు బండ్లు ఢీకొన్న కారణంగా మొన్న రాత్రి ఈ భయంకర సంఘటనజరిగింది. 64 మంది చనిపోయారని, 70 మంది గాయపడ్డారని అధికార వార్త. రెండుబండ్లు డ్రైవర్లూ, ఫైర్మన్‌లూ చనిపోయారు. ఇప్పటికప్పుడే సుమారు 44 శవాలు బయటపడినట్లు తెలుస్తోంది. దక్షిణ ఇండియాలో ఇదివరకెన్నడూ ఇంతటి ప్రమాదం వాటిల్లలేదు.

హృదయ విదారకమైన ఈ దుర్వార్త విని దురపిల్లని మానవుడుండడు. ఈ విషాద సంఘటనలో మృత్యువువాత బడిన ప్రయాణీకుల కుటుంబాలకు, క్షత గాత్రులకు ఇదే మా సానుభూతి. తమ ధర్మం నెరవేరుస్తూ మరణించిన రైల్వే 'కార్మికుల' రంజాన్ పండుగ సెలవు అనుభవించుదామని ప్రయాణం చేస్తూ ఈ దుస్సంఘటనలో హతమయిన కూలీల, కుటుంబాలకు మా సానుతాపం తెలియజేస్తున్నాం.

తక్కువ నడకరు ప్రసిద్ధి చెందిన పాసెంజరు – గూడ్సు బండ్లు ఢీ కొనడంవల్లకూడాఇంతే దారుణమైన ప్రాణనష్టం ఎలా కల్గిందో ఆశ్చర్యకరమైన విషయమే. ఈ ప్రమాదం గురించి బహిరంగ విచారణ జరిపించాలి.

అప్పుడప్పుడు ప్రమాదాలు సంభవించడమూ, ఆ పైరైల్వే అధికారులూ ప్రభుత్వోద్యోగులూ విచారణలు జరపడమూ, అంతటితో ఆ సమస్య తీరిపోవడమూ పరిపాటి అయిపోయింది. ఇలాంటి దారుణ సంఘటనలు తిరిగి జరగకుండా రైల్వే అధికారు లెట్టి తీవ్రచర్యలు తీసుకొంటున్నారో మనకు మాత్రం తెలియదు. కోట్లకు కోట్లురూపాయలు లాభం గడించుతున్న రైల్వే కంపెనీలు, రైల్వే కూలీలకు చాలీచాలని జీతాలిస్తున్నాయి. తగురక్షణ సౌకర్యాలు కల్గించడంలేదు. ఈ కంపెనీలకు ఇందులో భాగస్తులైన ప్రభుత్వానికీ కావలసింది పణమేగాని, మనుజుల ప్రాణాలు మాత్రం తృణప్రాయమే.

రాత్రి పదకొండున్నరకు జరిగిన ఈ దుస్సంఘటన వార్త టెలిఫోన్ సౌకర్యాలు లేక మద్రాసుకు తెల్లవారుఝామున చేరిందంటే మన రైల్వేలు ఎంత దౌర్భాగ్య స్థితిలో ఉన్నాయో తెలుస్తుంది.

ఇకముందిట్టి ప్రమాదాలు వాటిల్లకుండా ప్రభుత్వమూ రైల్వే అధికారులూ గట్టి చర్య తీసుకోవాలి. ఈ ప్రమాదానికి కారణం బహిరంగ విచారణ ద్వారా తెలుసుకోవాలి. తాతల నాటి బూజుపట్టిన ఇంజన్లను యంత్ర సామగ్రిని ఉపయోగించుట మానివేయాలి. ప్రమాదాలు తక్కువ కలిగే ఆధునిక పద్ధతులను రవాణాలో ప్రవేశపెట్టాలి.

కార్మికులకు న్యాయమైన వేతనాలు

త్వరలోబిల్లు ప్రవేశపెడతామని గిరిగారి ప్రకటన

మద్రాసు, జూన్ 14

న్యాయమైన వేతనాలు నిర్ణయించడానికి ప్రభుత్వానికి అధికారమిస్తూ గత మంత్రివర్గం తయారు చేసిన బిల్లు అవసరమైన మార్పులతో త్వరలోనే పార్లమెంటులో ప్రవేశపెట్టబడుతుందని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ వి. వి. గిరి నేడిక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో తెలిపారు.

కనీసవేతనాల చట్టానికి గతి సమావేశంలో ప్రవేశపెట్టిన సవరణ వచ్చే సమావేశంలో ఆమోదింపబడుతుందన్నారు. ఫ్యాక్టరీల చట్టానికి కొన్ని ఉపయోగకరమైన సవరణలు ప్రవేశపెట్టబడుతాయన్నారు.

ప్రధాని నెహ్రూ లండన్ నుంచి తిరిగి వచ్చిన తర్వాత దేశానికంతకూ వర్తించే కార్మిక విధానం రూపొందించబడవచ్చునని గిరిగారు తెలియజేశారు. ఈ లోగా కార్మిక శాఖకు, ఇతర శాఖలకూ మధ్య సంప్రతింపులు జరుగుతున్నాయని చెప్పారు.

వివిధ కార్మిక సంస్థలతో దీర్ఘకాల సంప్రతింపులు సాగుతున్నందున పారిశ్రామిక సంబంధాల బిల్లు ప్రవేశపెట్టడంలో ఆలస్యం జరిగిందన్నారు. ఇక త్వరలోనే బిల్లు, వస్తుందని ఆశాభావం వెలిబుచ్చారు.

వివిధరాష్ట్రాలలో పనిచేస్తున్న ఉద్యోగుల బిల్లులు బాగానే పనిచేస్తున్నప్పటికీ, అఖిలభారత చట్టంఅవసరమని, ఈ విషయమై తగు సూచనలను త్రైపాక్షిక కార్మిక సమావేశ స్థాయిసంఘం ముందు పెట్టగలవని గిరిగారు తెలిపారు. కార్మిక సంక్షేమ నిధినికూడా ప్రారంభించనున్నామని వెల్లడి చేశారు. ఈ నిధి కార్మికులనుంచే వసూలు చేయబడుతుందన్నారు.

కనీస వేతనాల చట్టాన్ని ఆమోదించటం ద్వారా కార్మికులందరికీ కనీసభృతి ఇవ్వాలనే సూత్రంలో మొదటి మెట్టు ఎక్కామని గిరిగారన్నారు. ఇక రెండవ మెట్టుగా కేంద్ర స్థాయిలో న్యాయమైన వేతనాల బిల్లు తీసుకొనివస్తామన్నారు. ఈ బిల్లు ప్రకారం ఆయా పరిశ్రమలకు కనీస వేతనాలు నిర్ణయించడానికి కార్మికుల, యజమానుల ప్రతినిధులతో కూడిన సంఘాలను ప్రభుత్వం నియమిస్తుందని, దీనికి తటస్థ అధ్యక్షుడు వుంటాడని అన్నారు.

"కనీస వేతనంకంటే ఎవ్వరికీ తక్కువ ఇవ్వబడదు. ఏ పరిశ్రమ అయినా కనీస వేతనంకూడా ఇవ్వలేకపోతే, అది మూత పడక తప్పదు." అన్నారు. వివిధ పరిశ్రమలలో కనీస వేతనాల నిర్ణయంలో ఆలస్యం జరిగిందని, వీటిని తొలగించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నదని చెప్పారు.

"ఈ సూచన ఎవరికి రుచించదు"

స్వామి రామానంద వ్యాఖ్య

సికింద్రాబాద్, జూన్ 13

"నేడో, రేపో రాజప్రముఖ్ వ్యవస్థ పోతలపిండే. విశాలాంధ్రకు నైజాంనవాబు రాజప్రముఖ్‌గా అంగీకరించాలన్న సూచన ఎవ్వరికీ రుచించదు" అని హైదరాబాద్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి రామానందతీర్థ నేడిక్కడ వ్యాఖ్యానించారు.

విశాలాంధ్రకు నైజాంను రాజప్రముఖుగా అంగీకరించాలని ఆంధ్ర కాంగ్రెస్ శాసన సభ్యులు శ్రీ చింతలపాటి సీతారామ వరప్రసాదమూర్తిరాజుగారు చేసిన సూచనకు జవాబుచెబుతూ స్వామిజీ ఇది ప్రస్తుతం అసలు ఒక సమస్య కానేరదన్నారు. ఇండియా ప్రభుత్వం నియమించే ఉన్నతాధికారుల సంఘం రాష్ట్రాల పునర్విభజన సమస్యను పరిశీలిస్తుందని, అందుచేత ఈ లోగా తాత్కాలిక ఏర్పాట్లు చేసుకునే సమస్యలేదని అన్నారు. హైదరాబాద్ ప్రజలకు సంబంధించినంతవరకూ వారు రాజప్రముఖుల వ్యవస్థ రద్దును కోరుతున్నారని స్వామిజీ ఉద్ఘాటించారు.

ఎన్ని సానుతాప సందేశాలు పంపినా, ఎన్ని సానునయ వాక్యాలు పలికినా పోయిన ప్రాణాలు, నైకల్యం చెందిన అంగాలు తిరిగిరావు. అయినా మృతులైన ప్రయాణీకులకు, క్షతగాత్రులైన వారికి నష్ట పరిహారం ఈయడం కనీస మానవ ధర్మం. ఇందుకు పూనుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

తెలంగాణాలో అరాజకానికి బాధ్యత కాంగ్రెసు ప్రభుత్వానిదే

కమిషన్‌నువేసి విచారణచేసి చూడమని శ్రీ రావి నారాయణరెడ్డి సవాలు

తెలంగాణా నాయకుల సన్మానసభలో ప్రసంగాలు

తణుకు, జూన్ 10

"యదార్థనిజయాలను విచారించి కాంగ్రెసు ప్రభుత్వపు నిజాయితీని ధృవపరచుకోమని పార్లమెంటులో నేను సవాలుచేశాను. . . ప్రభుత్వం ప్రజలపై అనవసరంగా దౌర్జన్యకాండను పూనుకొన్నదని మేము రుజువు చేస్తాం." అంటూ తెలంగాణా కమ్యూనిస్టు నాయకులు శ్రీ రావి నారాయణరెడ్డి తణుకులో జరిగిన అయిదవ ఆంధ్రరాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ మహాసభలో నేడు ప్రభుత్వాన్ని సవాలు చేశారు.

ఐదవ ఆంధ్రరాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ మహాసభకు సౌహార్ద ప్రతినిధులుగా వచ్చిన వీర తెలంగాణా నాయకుల గౌరవార్థం నిన్న రాత్రి యిచ్చట మృత్యుంజయనగర్‌లో బ్రహ్మాండమైన సన్మానసభ జరిగింది. సభకు శాసన సభ్యులు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావుగారు అధ్యక్షత వహించారు. నేడికప్పుడు తెలంగాణా నాయకులను ప్రజలకు పరిచయం చేస్తున్నప్పుడు "వీర తెలంగాణాకు జై" మున్నగు నినాదాలు మిన్నుముట్టాయి.

పరిచయంచేయబడినవారిలో శ్రీరావి నారాయణరెడ్డి, దేవులపల్లి, బి. నరసింహారెడ్డి, స్వరాజ్యా, ఆరుట్ల కమలాదేవి (యు. ఎల్. ఎ.) శాసనసభ్యులు శ్రీయుస్. రామనాథం, సి. రామచంద్రారెడ్డి, పెండ్లి వానుదేవరావు, ధర్మభిక్షంగార్లు, చిర్రావూరి లక్ష్మీనరసయ్య (ఖమ్మంమునిసిపల్ చైర్మన్), రామకృష్ణారావు, (వరంగల్ జిల్లా కమ్యూనిస్టు కమిటీ సభ్యులు), కొండపల్లి గోపాలరావు, (వరంగల్ జిల్లాకమ్యూనిస్టుప్రముఖులు), పట్టిగోండ నాగేశ్వరరావు, (తెలంగాణా కమ్యూనిస్టు కమిటీ సభ్యుడు) మొదలైన వారున్నారు.

సభా ప్రారంభంలో తెలంగాణా కవులు రచించిన ఉత్తేజకర గేయాలు పాడారు. అధ్యక్షులు ప్రసంగించుతూ భారత దేశానికి ఆశాజ్యోతి అయిన తెలంగాణా పోరాటానికి నాయకత్వం వహించి నడిపిన నాయకులను ఆహ్వానించటానికి గర్వస్తున్నామన్నారు.

శ్రీ నారాయణరెడ్డి ప్రసంగం

అనంతరం సభలో ప్రసంగించుతూ తెలంగాణా నాయకుడూ, పార్లమెంటు సభ్యుడూ అయిన శ్రీ రావి నారాయణరెడ్డిగారు యిలా అన్నారు:

"తెలంగాణా పోరాటానికి వ్యతిరేకంగా సాగుతున్న దుష్ప్రచారానికి సమాధానం ఇవ్వాలని నన్నడిగారు. సంతోషం. తెలంగాణా పోరాటం కూండాలు, హంతకులు జరిపిన పోరాటంకాదు. గూండాలకు, హంతకులకు వ్యతిరేకంగా జరిపిన పోరాటం అది.

"గత ఎన్నికల ఫలితాలు నాయిమాటను ఋజువు చేస్తున్నాయి: ఆ నాటికి పార్టీపై నిర్బంధాలు తొలగలేదు. వేయిమందికి పైగా జైళ్ళలోనో రహస్యంగానో వుండున్నారు. గ్రామగ్రామాన మిలిటరీ క్యాంపులబ్బాగే వున్నాయి. శాసన సభకు పోటీ చేసేటందుకు మనుష్యులుంగాని, పోటీ చేసిన వారికి ధనంగాని దొరకకుండా తరుముతూన్న రోజులు. ఇల్లాంటి పరిస్థితులలోకూడా శాసనసభకు పోటీచేసిన 40 స్థానాలలో 36 టిని గెల్చుకున్నాం. పార్లమెంటు స్థానాలకు 8 టికి పోటీ చేసి 7 ను గెలుచుకున్నాం. మనకు ఆనాడు ఇతర పార్టీలతో సహనావకాశాలు లభించే వుంటే బహుశా నేడు శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారి ప్రభుత్వం వుండేది కాదు. (హర్షధ్వనులు)

"తెలంగాణాలో కమ్యూనిస్టులు అనవసర హింసాకాండ ప్రారంభించారని కొందరి అభిప్రాయం. పోరాట చరిత్రను చూస్తే ఆ అభిప్రాయంలోని నిజానిజాలు బోధపడతాయి.

"1945 లో విసునూరి రామచంద్రారెడ్డి అనే దేశముఖుపై వెట్టికి వ్యతిరేకంగా ప్రారంభమైన పుర్వయం, ఆత్మరక్షణపై ప్రజలు ఆయుధాలు పట్టవలసిన దశకు అభివృద్ధి చెందింది.

"రామచంద్రారెడ్డి వెట్టిచేయించుకొన్నాడు. ప్రజల భూములు లాక్కున్నాడు. గూండాల సాయంతో గ్రామాలను దోపిడీచేశాడు. కోర్టులో సైతం తనను ఇక్కట్లుపెట్టిన బందరి మిత్రుణ్ణి హత్యచేయించాడు.

"పోరాటంలో ప్రజలు సాధించిన హక్కులను నిర్మూలించడమే ఈనాడు కాంగ్రెసు ప్రభుత్వంచేస్తూన్న పని. జైతులనుండి భూములను లాక్కొని జమీందార్లకు శిక్షవేస్తుతూంది.

"ప్రజల పక్షాన నిలబడిపోరాడిన ప్రజానాయకులపై వందల కేసులువేసి, ఘోర శిక్షలు విధిస్తూంది. నేడు తెలంగాణాలో యావజ్జీవ శిక్షలు, మరణదండనలు విధించబడినవారు 36 గురున్నారు. ఒక్క నల్లగొండలోనే 80 మందిపై కేసులున్నాయి.

శ్రీ బి. నరసింహారెడ్డి

ప్రభుత్వం మడతపేచి

"కమ్యూనిస్టులు పోరాటం ప్రకటించారు. గనక ప్రభుత్వం నిర్బంధ చర్యలకు దిగవలసివచ్చిందని ప్రభుత్వం అంది. అది వట్టి బుకాయింపే తర్వాత ఘటనలు ఋజువు చేస్తున్నాయి. కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాన్ని ఉపసంహరించింది. కాని, నిర్బంధచర్యలు ఆగలేదు. ఈ మాట కమ్యూనిస్టుల వద్ద ఆయుధాలు అలాగే వున్నాయి గనక – నని సాకు చెప్పింది. పార్టీ ఆయుధాలను ఇచ్చివేసింది ఇంకా ఆయుధా లున్నాయి గనక నిర్బంధాలు పెడుతున్నామంటూంది. ఇదో నాటిక మడత పేచీ తప్ప వేరు కాదు.

"పార్టీ నాయకులు రహస్యంగా వున్నారు గనుక వారేం చేయగలరో వని ఈ నిర్బంధం అన్నారు. నాయకులు బయటకు వచ్చేశారు. ఇప్పుడు వారిని పట్టుకొని శిక్ష వేస్తున్నారు. చిత్ర వధలు చేస్తున్నారు. ఇది. ప్రభుత్వపు నిజాయితీ. ఇదంతా ప్రజాఉద్యమాన్ని అణచేటందుకై చేస్తున్నదే గాని వేరు కాదు.

"కాని తెలుగువాళ్ళం కాంగ్రెసు దౌర్జన్యాలను సహించలేము. ఇవ్వనంటున్నా ఆంధ్రరాష్ట్రం సాధించాం. రాజధాని కర్నూలులో పెట్టిరాష్ట్రాన్ని రసాభాసు చేయకుండా పోరాడుతాం. సాధించి తీరుతాం. తర్వాత మెట్టు విశాలాంధ్ర. దానిని అటంక పరచడానికే కాంగ్రెసు ప్రభుత్వము తెలంగాణాలో నిర్బంధ చర్యలకు పూనుకొంది. వాటిని నిర్జించడంలో ఆంధ్ర ప్రజల తోడ్పాటు అవసరం. అది లభించి తీరుతుంది."

విశాలాంధ్రకై పోరాటం

ఆవెనుక శ్రీ దేవులపల్లి వెంకటేశ్వరరావు ఆంధ్ర, విశాలాంధ్ర పుర్వయాల సంబంధాన్ని వివరిస్తూ ఇట్లా అన్నారు:

"నిజాము సంస్థానాన్ని రద్దుపరచడం, జమీందారీ విధానాన్ని నిర్మూలించడం, విశాలాంధ్రను నిర్మించడం కోరకై తెలంగాణా వీరయోధులెందరో ఒరిగారు. నేడు ఆంధ్రరాష్ట్రం ఏర్పడబోతూంది. అది విశాలాంధ్ర నిర్మాణంలో ఒకమెట్టు. కాని ప్రజల ఆశలకు కాంగ్రెసువ్వడం మొండికాలు అడ్డుపెడుతూనే వుంటుంది. రాజధానిగా కర్నూలు నిర్నయం అటువంటిదే. నిజయవాడ తెలుగుదేశానికి రాజకీయ కేంద్రం. అటువంటే తెలంగాణా పోరాటానికి సహాయ సంపదలు లభించాయి. రాజధానిగా కర్నూలును నిర్ణయించడం విశాలాంధ్రకు ద్రోహం చేయడమే.

"కోస్తా, తెలంగాణా సమస్యలన్నీ ఉమ్మడి సమస్యలే. నందికొండ ప్రాజెక్టువలన తెలంగాణాలో 10 లక్ష ఎకరాలు సాగవుతుంది. గుంటూరు కృష్ణాజిల్లాలలో 18 లక్షలు సాగవుతుంది. ఈ రెండు ప్రాంతాలు ఒకే అధికారంలో వున్నప్పుడే మన ప్రాజెక్టులు, పరిశ్రమలు బాగా వృద్ధిపొందగలవు. రామపాదసాగరం నిర్మిస్తే తెలంగాణాలోని బొగ్గుగనులు నష్టపడతాయని నిజాం ప్రభుత్వం ఆటంకం చెబుతూంది. గని యజమానులు అడ్డగించారు. బస్తరులో ఇనుమువుంది. తెలంగాణాలో బొగ్గువుంది. ఆంధ్రుల ఈ ప్రాంతాలన్నీ ఏకాధికారంక్రిందకు వచ్చినప్పుడే భారీపరిశ్రమలు వృద్ధి పొందుతాయి. అయితే ఉమ్మడి ప్రయోజనాల సాధనకై విశాలాంధ్ర నేరంగా పాటించబడాలి.

పరిహారం నిలపాలి

"నైజాంనవాబుకు, జాగీర్దార్లకు నష్ట పరిహారంగా ఏటా కోటి రూపాయలు నివ్వవలసివస్తూంది. అది నిలిపితే ప్రాజెక్టులకు ధనం అమరుతుంది. నిజాముపద్దనున్న 100 కోట్ల రూపాయలను స్వాధీనపరచుకొని ఆంధ్రదేశాన్ని అభివృద్ధి చేసుకొందాం.

"ప్రజలను తప్పుదారి పెట్టడానికై కాంగ్రెసు తానూ నిజాము తొలగించాలనే అంటున్నానంటుంది. కాని, నిజామును తొలగద్రోయాలనే కమ్యూనిస్టులపై కాంగ్రెసు దాడి ఏల చేస్తుందికి? వారిదంతా బుకాయింపు.

"కాశ్మీరులో భూస్వామ్య విధానాన్ని రద్దుచేశారు. రాజరికం రద్దుచేశారు. అలాగే మనమూ చేయగలం. దానికి మొదటిమెట్టుగా ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించాం. నెహ్రూ ప్రభుత్వాన్ని అంగడీసిన జాతిగా తెలుగుజాతి ఎన్నబడుతూంది. ఈ మహాసాధనకై కమ్యూనిస్టుపార్టీ చేసిన కృషి అనన్యం.

"తెలంగాణాలో కమ్యూనిస్టుపార్టీ ఆంధ్ర మహాసభను నిర్మించి, పెట్టిన్యతి లేక పోరాటాన్ని నడిపింది.

"నిజాం, రజాకారు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ప్రజల్ని నడిపింది.

"వెనుకబడి వున్న కోయజాతిని మేల్కొలిపింది. తెలంగాణా ప్రజనం తను సమీకరించి అనేక పోరాటాలలో విజయం సాధించింది.

"ఈ విజయాలు విశాలాంధ్ర పోరాటంలో ఒక్కొక్క అడుగు అని చెప్పాలి. త్వరలో మనం జయాన్ని సాధిస్తాం."

కొంగ్రెసుకుట్రలను భేదించాలి

తర్వాత శ్రీమతి స్వరాజ్యం మాట్లాడుతూ తెలంగాణా గ్రామాలలో కాంగ్రెసు ప్రభుత్వం చేసిన, చేస్తూన్న దౌర్జన్యకాండను వివరిస్తూ ఇలా అన్నారు.

శ్రీమతి స్వరాజ్యం

"కాంగ్రెసు ప్రభుత్వంలో ప్రజల ప్రయోజనాలు నిర్లక్షితమవు. మనమంతా కలిసి కాంగ్రెసు కుట్రలను భేదించి విశాలాంధ్ర ను స్థాపించుకోవాలి. నాడే ఆంధ్రులు పౌరస్త్వ హక్కులను పొందగలరు. ఆంధ్రప్రాంతం సంపన్నం కాగలదు."

ఆఖరున శ్రీమతి ఆరుట్ల కమలాదేవి తెలంగాణా పోరాటంలో స్త్రీల పాత్రను వివరించారు. స్త్రీలుకూడా పురుషులతో పాటు మానవ హక్కుల పోరాటాలలో పాల్గొన వలిగినప్పుడే వారు నిజమైన స్వాతంత్ర్యం పొందగలుగుతారన్నారు.

సోవియట్, హంగరీ చైనా చిత్ర ప్రదర్శనం

తణుకులో రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ మహాసభ సందర్భంలో

తణుకు, జూన్ 13

ఇక్కడ జరుగుతున్న ఆంధ్రరాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ మహాసభసందర్భంలో సోవియట్, హంగరీ, చైనా కీర్తులు గత మూడు రోజులుగా ప్రదర్శించబడ్డాయి. నిత్యమూ వందలాది ప్రజలు అన్ని వర్గాలకు సంబంధించిన వారు చిత్రాలను వీక్షించారు. ప్రతి వారు తృణమో, పణమో కానుక యిచ్చారు. ముఖ్యంగా 'డైనమో స్టేడియమ్' అనే చిత్రాన్ని విద్యార్థులు, ఆటగాండ్రు బాగా కొనియాడారు. ఈ చిత్రాన్ని మరో మారు ప్రదర్శించాలని కోరారు.

రాష్ట్ర మహాసభకు శ్రీడాంగే సందేశం

తణుకు, జూన్ 14

ఆంధ్రరాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ మహాసభకు ప్రఖ్యాతకమ్యూనిస్టునాయకుడు శ్రీ ఎస్. ఎ. డాంగే ఒక సందేశం పంపుతూ, అనారోగ్యకారణాల వలన తాను మహాసభకు రాలేనందుకు చింతిస్తున్నామన్నారు. శ్రీ సుందరయ్య, రాజేశ్వరరావు, మద్దుకూరి చంద్రశేఖరరావు, బసవపున్నయ్యగార్ల సలహాలతో మహాసభ జయప్రదమౌతుందని ఆశిస్తున్నామని కూడా శ్రీ డాంగే గారన్నారు.

విశాలాంధ్రపై నైజాం ఆధిపత్యం: శ్రీ సంజీవరెడ్డి అంగీకారం

మద్రాసు, జూన్ 14

"విశాలాంధ్రకునిజాం నవాబు రాజప్రముఖుగా వుండాలనే సూచనను నేను నిస్సంకోచంగా ఆమోదిస్తున్నాను. రాజప్రముఖ్ వుండటంలో తప్పేమీలేదు. ఈ విషయమై ఇండియా ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తాను" అని ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నేడిక్కడ పత్రికా విలేఖరులతో అన్నారు.

ఆంధ్రరాష్ట్ర రాజధానిని కర్నూలులో నెలకొల్పాలని ఆంధ్ర శాసన సభ్యులు సమావేశం చేసిన నిర్ణయాన్ని కేంద్రప్రభుత్వం అంగీకరిస్తుందని, తనకు ఆవిధంగా వర్తమానం వచ్చిందని అన్నారు.

కర్నూలులో గృహవసతులు లేవనడం సరికాదని, విశాఖపట్నాన్ని మినహాయిస్తే ఆంధ్రలో కర్నూలు లాంటి వసతులుగల పట్టణంలేదని రెడ్డిగారు నిర్వచించారు. "రాజధానికి ఆదర్శప్రాయమైన ప్రాంతం కర్నూలు" అన్నారు.

అయితే ఆంధ్రప్రభుత్వ ఉద్యోగులకు వసతులుచూపడం కష్టం కావచ్చునని ఈవిషయంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని సూచించారు. లేకపోతే తానే ఢిల్లీ వెళ్ళినపుడు అక్కడ అధికారులతో మాట్లాడతానన్నారు.

కర్నూలునిర్ణయంపట్ల కోస్తాప్రజలు ఏమనుకుంటున్నారు అని అడ్డగా, "ఏమీ అనుకోడంలేదు" అన్నారు. "ఏమైనాఅనుకుంటే అది కమ్యూనిస్టుల ప్రేరేపణే. నాగిరెడ్డి, పుల్లారెడ్డిగారలు తప్ప విజయవాడను కోరేవారేలేరు" అన్నారు. ఆంధ్ర హైకోర్టును కోస్తాజిల్లాలలో పెడతామని, అయితే ఏ జిల్లాలో పెట్టేది చెప్పలేమని చెప్పారన్నారు. ఆంధ్రరాష్ట్ర బిల్లునుగూర్చి తనకేమీ తెలియదన్నారు.

కర్నూలు ఏకగ్రీవనిర్ణయం అంటున్నారుగదా అయితే మొన్న శాసన సభ చర్చసందర్భంలో ఆఖరి రోజున విశాలాంధ్రవిషయం మరల ఎందుకు చర్చించారు? అని అడ్డగా ఇలా అన్నారు:

"అందరూ ఏకమై ఏకగ్రీవనిర్ణయం చేస్తే బాగుంటుందని ఒక సూచన వచ్చింది. వాళ్ళేరు ఏకగ్రీవ నిర్ణయంగా కమ్యూనిస్టులు అంగీకరిస్తారేమో నని అడిగాము కాని వారు అంగీకరించలేదు. వాళ్ళేరులో వసతులు బాగున్నాయని దానిని అందరూ అంగీకరించారని, ఏకగ్రీవ నిర్ణయంకోసం నేనే ప్రయత్నం చేశాను. అది నాబలహీనతే కావచ్చు."

కర్నూలుకు రాకపోకల సౌకర్యాలను ప్రస్తావిస్తూ "రైల్వే మంత్రితో చెప్పి విజయవాడనుంచి రోజూ ఒక ఎక్స్‌ప్రెస్, రేణిగుంట నుంచి మరో ఎక్స్‌ప్రెస్ నడిపించడానికి ప్రయత్నిస్తాను" అన్నారు. దిన పత్రికా కార్యాలయం నెలకొల్పడానికి మాత్రం కర్నూలులో ఇబ్బందులు వున్నాయన్నారు.

తాను అసెంబ్లీకి ఎక్కడనుంచి పోటీ చేసేది ఇంకా నిర్ణయించుకోలేదని రెండు మూడు రోజుల్లో వెల్లడిస్తానని చెప్పారు. తమ సభ్యత్వాలకు రాజీనామా ఇస్తామని చాలమంది ముందుకు వస్తున్నారని చెప్పారు.

యుద్ధం మధ్యలో నాటక పోటీలు

కొరియన్ ప్రజల ఉత్సాహం

ప్యాంగ్‌యాంగ్, జూన్ 8

మే నెల రెండో సగభాగంలో ఉత్తర కొరియా రాజధాని ప్యాంగ్‌యాంగ్ నగరంలో 12 రోజులపాటు పాటల, నాటకాల పోటీ జరిగింది. దేశం నలుమూలలనుంచీ వచ్చిన 891 మంది కొరియను కళాకారులు ఈపోటీలలో పాల్గొన్నారు.

మొత్తం యీ 12 రోజులలో గీతికలయితేనేం, నాటకాలయితేనేం 200కు పైగా ప్రదర్శించబడినాయి. పాల్గొనిన వారిలో నూటికి 70 మంది ఫ్యాక్టరీల నుంచీ, స్కూళ్ళనుంచీ, గ్రామాల నుంచీ వచ్చినవారే.

ప్రదర్శనల అనంతరం ఎక్కువ నిపుణత జూపినవారికి బహుమతులు పంచిపెట్టారు. [నవచైనా వార్తాసంస్థ]

తేలప్రోలు అగ్ని బాధితులకు సహాయం

తేలప్రోలు అగ్ని బాధితుల సహాయార్థం కృష్ణాజిల్లా కన్నకదరంలోని శ్రీ జాస్తి వెంకటేశ్వరరావు, జాస్తి చంద్రయ్యగార్లు కొయ్యి తొటాలను పంపారు.

ఎవరెస్టు శిఖర విజేతలు

అనుభవాల వివరణ

డార్జిలింగ్ (హిమాలయ), జూన్ 5

ప్రపంచంలో అన్నిటికన్నా ఎత్తయిన శిఖరం ఎవరెస్టును అధిరోహించిన టెన్సింగ్, హిల్లరీలు తాము అశిఖరంపై 20 నిముషాలు ఎలాగడిపిందీ రాయిటర్ విలేఖరికి యిక్కడ తెలియజేశారు.

బౌద్ధ సన్యాసులతో కూడిన ఈ గ్రామంలో విశ్రాంతి తీసుకుంటున్న హిల్లరీ ఇలా అన్నాడు:

శిఖరాగ్రంలో ఎంతో బాగుంది. ఆదినం చక్కటి గాలివీస్తోంది. అక్కడికి మేము చేరుకోగానే నా సహచరుడు నాచుట్టూ చేతులు వేసి నన్ను ఆలింగనం చేసుకున్నాడు.

"నేను చాలా ఆనందించాను. ఎక్కువ అలసట చెందలేదుకూడా. ఐక్యరాజ్యసమితి, బ్రిటన్, నేపాల్, ఇండియాల పతాకాలను టెన్సింగ్ పట్టుకుని వుండగా నేను ఫొటో తీశాను.

మేము 9 వ బిరంనుంచి (27900 అడుగులు) ఉదయం 6¾ కు బయలుదేరి, 2½ గంటల తర్వాత ఎవరెస్టు దక్షిణాగ్రాన్ని చేరుకున్నాము. 11¾ గంటలకు శిఖరాగ్రాన్ని చేరాము. దిగటానికి ముందు చుట్టూతా బాగా పరికించాము. అయితే ఆక్సిజన్ నిల్వ తగ్గిపోతూవుంది. అందుచేత 5 గంటలలోగా సౌత్‌కోల్ శిఖరానికి వచ్చి చేరాము."

తిరిగి ఎవరెస్టును ఎక్కుతారా? అని టెన్సింగ్‌ను అడగగా "మళ్ళీ ఎక్కను. ఇప్పటికే ఏడుసార్లు ప్రయత్నించాను. అయితే ఇకఇప్పుడు గుడ్విన్ ఆస్టిన్ శిఖరాన్ని ఎక్కాలనుకుంటున్నాను." అన్నాడు. (ఇది ఎవరెస్టు తర్వాత ఎత్తయిన శిఖరం)

టెన్సింగ్ హిమాలయా శిఖరాన్ని దిగిరాగానే, 78 ఏళ్ళ వృద్ధురాలైన తన తల్లిని చూడటానికి వెళ్ళాడు. ఆమె థామి అనేగ్రామంలోవుంది

"నేను ఎవరెస్టును ఎక్కినందుకు ఆమె నాలాగానే సంతోషించింది. ఎందుకంటే ఇకమీదట నన్నుగురించి ఆమె భయపడనవసరంలేదు.

నేనిప్పుడు డార్జిలింగ్ వెళ్ళి నా భార్యను, ఇద్దరు కూతుళ్ళను చూడాలనుకుంటున్నాను. అక్కడే విశ్రాంతి తీసుకుంటాను" అని టెన్సింగ్ అన్నాడు.

తెలుగులు

విజయవాడలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆర్యా!

విజయవాడ గవర్నమెంట్ హాస్పిటలులో శవములగది హనుమాన్ పేట వైపుగల ఆసుపత్రి సరిహద్దులో వున్నది. ఆ గదిలో శవముల దుర్వాసన భరించలేములేదు. ఆ ఆసుపత్రి వైపునుండి వచ్చుటకే పరిసరగృహములలో నివసించుట చాలా కష్టముగా వున్నది. కనుక, మునిసిపల్ హెల్తు డిపార్టుమెంట్, గవర్నమెంటు హాస్పిటల్ అధికారులు ఈ విషయంలో శ్రద్ధతీసుకొని శవముల గది వేరొక చోట ఏర్పాటు చేయించుట ప్రజాశ్రేయస్సు కోరిన పరిపాలకుల లక్షణం.

ఈ విషయంలో ఏమాత్రం ఆలస్యం చేసినా అంటువ్యాధులు ప్రబల గల పరిస్థితి ఏర్పడగలదు. కనుక వెంటనే చర్యలు తీసుకోవలయునని అధికారులను కోరుచున్నాను.

జె. బి. కె. చౌదరి.

విజయవాడ, జూన్ 14

వినుకొండ

వినుకొండ కుట్టుపనివారల సంఘ అధ్యక్షుడు శ్రీ పొల్వాది సుబ్బయ్యగారు ఈనెల 12 వ తేదీ తెల్లవారుఝామున కీర్తి కాయులైనారు. వీరికి సానుభూతిగా కుట్టుపని వారు తమ పనులను ఆపి, వారి భౌతిక దేహమును 11 గం॥లకు స్మశానమునకు తీసికొని వెళ్ళారు.

1953 జూన్ 16 మంగళవారం
విజయ సంవత్సర
జ్యేష్ఠ శుద్ధ
పంచమి రా. 10–7
ఆశ్లేష రా. 7–7

రాజధానితో రాయలసీమ ప్రజలు మోసపోరు

తణుకు బహిరంగసభలో కమ్యూనిస్టు శాసనసభ్యుడు శ్రీ పుల్లారెడ్డి ఉద్ఘాటన

మృత్యుంజయనగర్ (తణుకు), జూన్ 13

"రాజధానితో రాయలసీమ ప్రజలను మోసపుచ్చగలుగుతామని కాంగ్రెసు - ప్రజాసోషలిస్టు - లోక్ పార్టీ నాయకులు భావించితే, వారు కేవలం భ్రమపడుతున్నారని చెబుతున్నాను. విజృంభిస్తున్న రాయలసీమ ప్రజా ఉద్యమాల ముందు మీ పప్పులుడకవు అని ఆ పార్టీ నాయకులను నేను హెచ్చరిస్తున్నాను" అని రాయలసీమ కమ్యూనిస్టు శాసన సభ్యులు శ్రీ చండ్ర పుల్లారెడ్డిగారు మొన్న ఇక్కడ పెద్ద సభలో ఉద్ఘాటించారు.

ఐదవ ఆంధ్రరాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ మహాసభ సందర్భంలో మొన్న రాత్రి యిచ్చట పెద్ద బహిరంగసభ జరిగింది. సభలో రాయలసీమ కమ్యూనిస్టు నాయకులు, శాసన సభ్యులు అయిన శ్రీ చండ్రపుల్లారెడ్డి, తరిమెల నాగిరెడ్డిగారలు ఆంధ్రరాజధాని విషయంలో కాంగ్రెసు - లోక్ - ప్రజా సోషలిస్టు పార్టీల కుతంత్రాలను బట్టబయలు చేశారు.

ఆహ్వాన సంఘం తరఫున శ్రీ వంకా సత్యనారాయణగారు, విజయవాడ కమ్యూనిస్టు నాయకులు శ్రీ తమ్మిన పోతరాజుగారిని సభాధ్యక్షత వహించాలని కోరారు. అధ్యక్షులను, శ్రీ చండ్ర పుల్లారెడ్డి, తరిమెల నాగిరెడ్డిగార్లను వేదిక మీదకు ఆహ్వానించారు.

శ్రీ తమ్మిన పోతరాజుగారు మాట్లాడుతూ మృత్యుంజయుడువంటి విప్లవ వీరులను గన్న పశ్చిమ గోదావరి జిల్లా ప్రజలకు జేజే లర్పించారు.

గత 5 సంవత్సరాల పరిపాలనలో ఘోర నిర్బంధ విధానం అమలు పర్చిన కాంగ్రెసు, ప్రజలకు దూరమైందని రాజధాని నిర్ణయం విషయంలో కూడా ప్రజా వ్యతిరేక నిర్ణయమే చేసిందని అన్నారు.

కర్నూలుజిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ చండ్ర పుల్లారెడ్డి ఎం. ఎల్. ఏ. హస్త ధ్వనాలమధ్యలేచి రాజధాని నిర్ణయంలో కాంగ్రెసు, లోక్, ప్రజాసోషలిస్టుపార్టీల ద్రోహాన్ని బట్టబయలు చేశారు :

శ్రీ సి. పుల్లారెడ్డి

ఆయన యిలా అన్నారు :

"40 సంవత్సరాలుగా ప్రజలు ఎంతో కష్టపడి, ఎన్నో త్యాగాలుచేసి రాష్ట్రం సాధించుకుంటే నేడు ఈ పార్టీలవారు ప్రజల ఉత్సాహాన్ని వమ్ముచేశారు.

రాజధాని విషయంలో తమ అభిప్రాయం తీసుకుంటారని ప్రజలు ఆశించారు. వాంఛా వచ్చినది లగాయతు ఈ పార్టీలవారు ప్రజల దగ్గరకు వెళ్లి తమ అభిప్రాయాలను చెప్పలేదు. కనీసం రాయలసీమ ప్రజలలో సైతం వారేమీ ప్రచారం చేయలేదు.

ఆకస్మాత్తుగ జూన్ 1 వ తేదీరాత్రి కర్నూలు ముఖ్యపట్టణంగా నిర్ణయించిన వీరుఏకారణాలైతే చెబుతున్నారో ఆ కారణాలను ప్రజలముందు అంతవరకు చెప్పనేలేదు.

ఈనిర్ణయం ప్రజా క్షేమంకోసం, వెనుకబడిన ప్రజలను ఉద్ధరించడంకోసం, ఆంధ్ర ప్రజల మధ్య ఐక్యత నిర్మించడంకోసమే అయినట్లయితే ప్రజలకు చెప్పటానికి వారికున్న అభ్యంతరం ఏమిటి?

గత చరిత్ర

రాయలసీమకు 10 సంవత్సరాల కాలంలో, కాంగ్రెసు నాయకులు లేదా సంజీవరెడ్డి, రంగాగార్లు ఏమిచేశారు? ప్రకాశంగారు 1938 లో రెవిన్యూ మంత్రిగాను, 1946 లో ముఖ్యమంత్రిగాను ఉన్నారు. అల్లాగే సంజీవరెడ్డి, కళా వెంకట్రావు, తదితరుల అధికారంలో ఉన్నారు. ఆనాడు వీరికి రాయలసీమనుగురించి ఎందుకు పట్టలేదు? ప్రాజెక్టులకోసం వీరుచేసినశ్రమ ఏమిటి? ఆంధ్రదేశంలో వీరు నిర్వహించిన అభివృద్ధి ప్రణాళికలు ఏమిటి?

"విజయవాడలో అన్నీ మురుగు కాల్వలే అని ఒక కాంగ్రెసు ప్రముఖుడు మొన్న చర్చలో ఆక్షేపించాడు. ప్రకాశం పేరిట, గోపాలరెడ్డి పేరిట విజయవాడలో రోడ్లుఅయితే నిర్మించుకున్నారుగాని, మురుగు నీటిసౌకర్యం మాత్రం వీరు ఎందుకు కలిగించలేదు. (హస్త ధ్వానాలు) రాయలసీమగాని, కోస్తాజిల్లాలుగాని గర్వించదగ్గది ఒక్కటైనా వీరు చేశారా చెప్పమనండి (మళ్ళీ హస్త ధ్వానాలు).

రాజధాని తీసుకొని వచ్చుట ద్వారా రాయలసీమకు ఒరగేదేమీలేదు. రాయలసీమకు ఏప్రాజెక్టులు నిర్మిస్తారు? ఏ అభివృద్ధి ప్రణాళికలకు ఎంతడబ్బు కేటాయిస్తారు.? ఇవి మాత్రం వీరు చెప్పరు!

కమ్యూనిస్టుపార్టీ రాయలసీమాభివృద్ధికి ఒక కార్యక్రమం సూచించింది. పదవులకోసమే కాకపోతే తమ కార్యక్రమం ఏమిటో పై పార్టీలనాయకులు ఎందుకు సెలవివ్వరు?

చైతన్యంపొందిన కోస్తా ప్రజల ముందంజ

కర్నూలు రాజధాని నిర్ణయించటంలోగల అసలు రహస్యం ఏమిటి? వెనుకబడిన ప్రాంతాల్లోని ప్రజలను రెచ్చగొట్టి, ప్రాంతీయ దురభిమానాలు ద్వేషాలు రగుల్కొలిపి వీటిపై ఆధారపడదామని వీరు కుతంత్రం చేశారు.

ప్రజలకు వీరు ఏమీ చేసింది లేక పోవుటవల్ల - రాజకీయంగా చైతన్యవంతులైన కోస్తా జిల్లాల ప్రజలు వీరికి గత ఎన్నికలలో తగిన శాస్తి చేశారు.

సర్కారుజిల్లా ప్రజలు ఆంధ్రలో ప్రతి ఉద్యమంలోను ముందుండి నాయకత్వం వహించారు. జాతీయపోరాటంలోను, నేడు రైతుకూలీ ప్రజా ఉద్యమాల నిర్మాణంలోను ఎంతో కృషిచేసి అనుభవం గడించారు. రాష్ట్ర ఉద్యమంలో సైతం వీరు ముందున్నారు. వీరి అనుభవాలను వెనుకబడిన ప్రాంతాల ప్రజలు తీసుకుని క్రమంగా ముందుకు వస్తున్నారు.

కాంగ్రెసు, లోక్, ప్రజాసోషలిస్టు పార్టీలు చైతన్యం పొందిన ఈ ప్రజలకు మొహం చాటుచేసి, సుదూరంగా పోయి అక్కడ కుర్చీలలో కూర్చోవాలనుకుంటున్నారు. రాజధాని నిర్ణయంలో ఇదే ప్రధాన కారణమని ఘంటాపథంగా చెబుతున్నాను.

అయితే రాయలసీమ ప్రజలు వెనుకబడే ఉన్నారనుకోవటం పొరపాటు. రాయలసీమలో ప్రజా ఉద్యమాలు విజృంభిస్తున్నాయి. ఆకలి యాత్రలు నడిపారు. పేలాది రైతుసంఘంలో చేరారు. ప్రాజెక్టులపై ఆందోళన చేశారు. రాష్ట్ర ఉద్యమంలో సైతం పాల్గొన్నారు. అందుచేత రాజధాని తీసుకువచ్చి బిల్డింగుల నిర్మాణంలో ఒకటి, రెండుకోట్లు ఖర్చుపెట్టినంత మాత్రంచేత రాయలసీమప్రజలు సంతృప్తిపడరు. తమకు ఏమికావాలో వేటి ద్వారా తమ సమస్యలు పరిష్కారమౌతాయో వారికితెలుసు. ప్రాజెక్టులు నిర్మించమని రాయలసీమ ప్రజలు తప్పక అడుగుతారు. శివాయి జమా భూములు యిమ్మని అడుగుతారు. అందుచేత అక్కడ కూడా ఈ పార్టీల పప్పులు ఉడకవు.

రాజధానిస్థలం నిర్ణయించేందుకు జరిగిన సమావేశంలోనే అనంతపురంలో శ్రీ నాగిరెడ్డి 8 వేలమంది ప్రజల సభకు కాంగ్రెసువారిని ఆహ్వానించి తమఅభిప్రాయం చెప్పమన్నారు. 8 వేలమంది ప్రజల ఎదుటికివచ్చి మాట్లాడగల కాంగ్రెసునాయకులు ఎవరున్నారు? (హస్తధ్వనులు) ఆసభలో-విజయవాడనే ముఖ్యపట్టణం చేయాలని తీర్మానించారు. రాయలసీమ ప్రజాభిప్రాయానికి ఇది ఒక చక్కని ఉదాహరణ.

కర్నూలు రాజధానిగా నిర్ణయించినందుకు కదిరిలో హర్తాల్ జరిగింది. ఇది రాయలసీమ ప్రజల అభిప్రాయానికి గీటురాయి" అని కరతాళధ్వనులమధ్య శ్రీ పుల్లారెడ్డిగారు తమ ఉపన్యాసాన్ని ముగించారు.

తరువాత లెజిస్లేచర్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ తరిమెల నాగిరెడ్డిగారు మాట్లాడుతూ యిలా అన్నారు :

శ్రీ నాగిరెడ్డి

"రాజధాని నిర్ణయంలో ప్రజలకు ద్రోహంచేసిన బుద్ధిమంతులు - సంజీవరెడ్డిగారుగాని, ప్రకాశం పంతులుగారుగాని, రంగనాయకులుగారు గాని - ఈ ఒక్క విషయంలోనే చేశారా ద్రోహం? రాష్ట్రం రాకుండా, ఆంధ్ర ప్రభుత్వం ఏర్పడకుండా మొదటినుంచీ యత్నించినవారేకదా. ఆంధ్రరాష్ట్రాన్ని సాధించుకొన్నది ఆంధ్ర ప్రజానీకమే గాని యీ నాయకులుగారు.

ఆంధ్ర మహాసభ పిలిచిన రాష్ట్ర సమావేశానికి సంజీవరెడ్డి, ప్రకాశంగార్లు రాకపోవడమే రాష్ట్రంపట్ల వీరి విముఖత్వానికి దృష్టాంతం. లోక్‌పార్టీ నాయకుడు వెలగపూడి రామకృష్ణ రాష్ట్రం ఇస్తే కమ్యూనిస్టులు బలపడతారని కౌన్సిల్‌లో అన్నాడు.

ప్రజాభిప్రాయాన్నికోల్పోయినయీ పార్టీలనాయకులు నాయీసలాలనందుకుంటారా? రాజధానిసమస్యపై మనం అందరం రాజీనామా ఇద్దాం - రాయలసీమలో మామన్న 5 సీట్లకంటే ఎక్కువ సంపాదించుకుంటేనైనా బుద్ధి తెచ్చుకుంటారా? వారలా సిద్ధపడరని నాకు తెలుసు-కారణం ప్రజలంటే వారికి తగని భయం.

గూడుపుఠాణీ

ప్రకాశంగారు జూన్ 1 వ తేదీ రాత్రివరకు కనీసం తనపార్టీ వాళ్ళకైనా రాజధాని నిర్ణయంగురించి ఏమీ చెప్పలేదు. ఇటువంటి వారిని ఏమనాలి? (శ్రీ అనాలి అని సభలో కేకలు) ప్రజాస్వామికవాదులమనిచెప్పే వీరు అడుగడుగునా ప్రజాస్వామిక సూత్రాలను కాలదన్నారు.

మొన్నజరిగిన శాసన సభ్యుల సమావేశంలో అధ్యక్షస్థానంలో శ్రీ ప్రకాశం కూర్చుని పక్షపాతంగా ప్రవర్తించారు. కర్నూలు గురించి వకాల్తా మొదలు పెట్టారు. ఈ ప్రజాస్వామిక విరుద్ధ పద్ధతిని గురించి ప్రశ్నించటానికి ప్రజలకు హక్కుంది. తప్పక నిలదీసి అడుగుతారు."

విశాలాంధ్ర పేరుతో ప్రజలను మభ్య పరచటానికి వీరుచేస్తూన్న ప్రచారాన్ని బట్టబయలుచేస్తూ శ్రీ నాగిరెడ్డి ఇలా అన్నారు :

"ఆంధ్రరాష్ట్ర సాధనకోసం వీరు చేసిన పోరాటం ఏమీలేదని అందరకు తెలుసు. అవిధంగానే విశాలాంధ్ర విషయంలో వీరుచేసిన కృషి సున్నా.

6 నెలలలో విశాలాంధ్ర రాకపోతే వీరు పోరాడడానికి సంసిద్ధంగా ఉన్నారా? చెప్పమనండి. అందుచేత వీరు చెప్పిన మాటలను ప్రజలు నమ్మజాలరు.

హెచ్చరిక

మరొక లోక్‌పార్టీ నేత శ్రీ తిమ్మారెడ్డి ప్రాంతీయ విభేదాలను రెచ్చగొట్టటకు సర్కారు ప్రజలను పిండాలని అన్నారు. అంతేకాదు పోలీసు రాజ్యం నెలకొల్పుతామనికూడా అన్నారు.

రాయలసీమకు ఏదో ఒలకబోస్తామని వీరు అంటున్నారుకదా, పోలీసు రాజ్యం నెలకొల్పితే వీరు ప్రజలకు సాధించేది ఏమిటి? పోలీసు రాజ్యం పెడితే తిండి కరువు పోతుందా? ప్రాజెక్టులు వస్తాయా? విద్యా, వైద్య సౌకర్యాలు ఏర్పడతాయా? రాయలసీమ ప్రజలు అదేనా కోరుతున్నది?

తిమ్మారెడ్డి ప్రభృతుల నిజస్వరూపం ఇంటులోనే తెలిపోతూంది. వీరికి అటు రాయలసీమ ప్రజలపైగాని ఇటు కోస్తా ప్రజలపైగాని అనురాగంలేదు.

సర్కారు జిల్లాలలో ఈ నాయకమ్మన్యులు చేసిన ఘోరహత్యాకాండకు ప్రజలు తగుబుద్ధి చెప్పారు. కమ్యూనిస్టులనే తమ ప్రతినిధులుగ ఎన్నుకున్నారు.

ఈ సారి పోలీసు రాజ్యం పెడితే రాయలసీమ ప్రజలుకూడా తగు బుద్ధి చెప్పుతారు. (హస్తధ్వనులు)

ఆంధ్ర ప్రజాజీవితంలో మీకు స్థానంలేదని పై మూడుపార్టీల నాయకులకు ప్రజలు బోధించి తీయతారు."

అధ్యక్షుని తుదిపలుకులతో సభ జయప్రదంగా ముగిసింది.

విశాఖపట్నం, మధ్య తరగతి ఉద్యోగుల సమావేశం

విశాఖపట్నం, జూన్ 8

నిన్నటి దినం టౌన్ హాలులో, శ్రీ నరసింగరావుగారధ్యక్షతను, మధ్య తరగతి ఉద్యోగుల సంఘ ద్వితీయ వార్షికోత్సవసభ జరిగినది. ఉద్యోగుల సంఘ ఉపాధ్యక్షులు శ్రీ నాగిపతిరావు, సంఘ నిర్మాణమతి శీఘ్రగతిని కొనసాగవలసిన ఆవశ్యకతను గూర్చి ప్రసంగించారు. శ్రీ నరసింగరావుగారు స్థానిక సంస్థలలోను, ప్రభుత్వ కార్యాలయాలలోను పనిచేస్తున్న ఉద్యోగుల ఆర్థిక పరిస్థితిని గూర్చి ప్రసంగిస్తూ, ప్రభుత్వం రూల్సును పునరాలోచించి, మార్చవలసిన ఆవశ్యకత ఎంతేని వున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ స్థానిక బోర్డుల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల మధ్యగల వ్యత్యాసం పోవాలనీ, సమాన వేతనాలుండవలెననీ వక్కాణించారు.

విశాఖపట్నంలో బియ్యం ధర విపరీతంగా పెరగడంవలన, ప్రభుత్వం న్యాయమైన ధరలకు షాపులను తెరవాలని కోరుతూ, సభవారు ఏకగ్రీవంగా తీర్మానించారు. మరొక తీర్మానంలో త్వరలో ఏర్పడనున్న ఆంధ్రరాష్ట్రప్రభుత్వం, ఉద్యోగులకు సెంట్రల్ పేకమిషన్ సూచించిన ప్రకారం జీతాల స్కేళ్ళును, అలవెన్సులను యిచ్చేటట్లుగా తగిన చర్యలను తీసుకోవలెనని ప్రభుత్వాన్నభ్యర్థించబడింది. సభలో మరికొన్ని తీర్మానాలామోదింపబడిన తరువాత మాతన సంవత్సరానికి కార్యవర్గ అధ్యక్షులుగా శ్రీ ఎ. కృష్ణమూర్తి; ఉపాధ్యక్షులుగా శ్రీ కె. ఎ. సన్యాసిరాజన్; కార్యదర్శులుగా శ్రీ పి. గోపాలకృష్ణ; సహాయ కార్యదర్శిగా ఆర్. నరసింహమూర్తి; కోశాధికారిగా శ్రీ జె. వి. ఆర్. నారాయణరావుగారలను, మరి 10 మంది కార్యనిర్వాహకవర్గ సభ్యులను ఎన్నుకోవడమైంది.

పంచదార దిగుబడిసిబట్టి టన్నుచెఱకుకు రు48లు

(OO)

ఇవ్వవచ్చునని ఉయ్యూరు చెఱకు రైతుల సభలో శ్రీ వై. వి. కృష్ణారావుగారి వివరణ

ఉయ్యూరు, జూన్ 14

కృష్ణాజిల్లా ఉయ్యూరు సుగర్ ఫ్యాక్టరీ ఏరియా చెరుకుఉత్పత్తిదారుల సమావేశం యిటీవల ఉయ్యూరులో జరిగింది. శ్రీ కడియాల పిచ్చయ్య అధ్యక్షత వహించారు.

ఆంధ్రరాష్ట్ర చెరుకు ఉత్పత్తిదారుల సంఘఅధ్యక్షులు శ్రీ వై. వి. కృష్ణారావు సభను ప్రారంభిస్తూ చెరుకు ఉత్పత్తిదారుల సాధక బాధకాలను, ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలను గురించి సమగ్రంగా వివరించారు.

గత సంవత్సరం అక్టోబరులో ఆంధ్రరాష్ట్ర చెరుకు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పడిన దగ్గరనుంచి జరిగిన కృషిని వివరించారు. ముఖ్యంగా చెరుకు ధరను గురించి జరిపిన ఆందోళన పోరాటాలను వివరించారు. ఆందోళన ఫలితంగానే యీనాటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరుకు ధర విషయంలో "సెస్మా ఫార్ములా"ను (పంచదార దిగుబడి ఖరీదులనుబట్టి చెరుకు రైతుకి ధర ఇచ్చే పద్ధతి) అంగీకరించాయన్నారు. ఈ ఫార్ములాను ప్రభుత్వం అంగీకరించిన పద్ధతి ననుసరించి ఈనాడున్న పంచదార ధరలనుబట్టి చెరుకు టన్ను 47 రూపాయలు, 48 రూపాయలకుతగ్గకుండాధరరావటానికి వీలుందన్నారు. అయినప్పటికి మిల్లు యజమానులు ఏటా రు. 41 లేక రు42లు ఇచ్చి రైతులకళ్ళనీళ్ళుతుడవాలని ఆలోచించుతున్నారని అన్నారు.

రైతులు మిల్లుయజమానుల కుట్రలలో పడక వారికి రావలసిన న్యాయమైన ధరకై పోరాడాలని విజ్ఞప్తి చేశారు.

ఉయ్యూరు సుగర్ ఫ్యాక్టరీకి యీ సీజనుకి 963 దిగుబడివచ్చిన దానినిబట్టి ఈనాటి పంచదార ధరతో మాస్తే టన్నుకి రు 48 లు ధర్మవస్తుందన్నారు.

అనంతరం గత సంవత్సరం పంచదారపై విధించిన అదనపు డ్యూటీ రు 8/లు రద్దుచేసి అది చెరుకు రైతుకి యిప్పించాలని, సెమ్మఫార్ములా ప్రకారం చెరుకు రైతులకు రావలసిన అదనపు ధరను అక్టోబరు 1 వ తేదీ మించకుండా యిప్పించాలని, ఆంధ్రరాష్ట్రానికి ప్రత్యేక పంచదార సలహా సంఘాన్ని ఏర్పాటుచేసి అందులో ఆంధ్రరాష్ట్ర చెరుకు వుత్పత్తి దారుల సంఘానికి ప్రాతినిధ్యం యివ్వాలని మొదలైన తీర్మానాలు సభలో అంగీకరించారు.

బి. ఐ. టి. కార్మికులకు అండదండలు

వినుకొండ, జూన్ 14

ఈ నెల 11 వ తేదీన యిచ్చట జరిగిన బహిరంగసభలో గుంటూరు బి. ఐ. టి. కార్మికుల పోరాటానికి సహాయంగా స్థానిక బంగారపు పనివారు రు 12 లు విరాళం యిచ్చారు. ఆ సహాయం గుంటూరు కార్మిక సంఘానికి పంపించారు.

శిస్తులు చెల్లించలేని యినాం రైతులు

చెరువులు దాగుచేయించాలని తీవ్రాందోళన

జక్కపల్లిగూడూరు, జూన్ 14

నెల్లూరుజిల్లా కావలితాలూకా యజ్ఞనారాయణపురం, అనంతబొట్లవారి కండ్రిక, భాస్కరవారి కండ్రిక మొదలగు యినాం గ్రామాలలోని చెరువులు ఎంతో కాలంగా మరమ్మతులు లేకుండా వున్నాయి. అందుచేత ఆచెరువులకింద భూముల సాగుకు సరిపడినంత నీరు నిలువచేయడానికి వీలులేక ప్రతిసంవత్సరము పంటలు దెబ్బతిని అర్ధ, పాతిక పాలు పంటమాత్రమే పండుతూంది.

కాని యినాందార్లు మాత్రము పూర్తి శిస్తులు వసూలు చేస్తున్నారు. పొరుగున వున్న రైత్వారీ గ్రామాలలో యకరం 1 కి రు. 7, 8 మాత్రమే శిస్తువుంటే ఈ యినాంగ్రామాలలో యకరానికి రు13, 14 ల వరకు రైతులను గోళ్లూడగొట్టి యినాందార్లు వసూలు చేస్తున్నారు.

ఈ పరిస్థితులలో రైతులు రైతు సంఘ యాజమాన్యాన శిస్తుల నిరాకరణకు పూనుకున్నారు.

చెరువులు, నీటి ఒనరులు మరమ్మతులు చేయించనిదే శిస్తులు చెల్లించమనీ, శిస్తు రైత్వారీ రేటుకు తగ్గించాలనీ, యినాం గ్రామాలన్నింటినీ ప్రభుత్వ స్వాధీనం చేసుకోవాలనీ రైతులు ఆందోళన సాగిస్తున్నారు.

(వి. వి.)

కొత్త ప్రాథమిక విద్యా విధానం

మేజర్ పంచాయితీలకుకూడా వర్తింపు

మద్రాసు, జూన్ 14

సంస్కరించబడిన ఎలిమెంటరీ విద్యా విధాన స్కీమును మేజర్ పంచాయితీలకు కూడా వర్తింప చేయాలని మద్రాసు ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ స్కీముప్రకారం పిల్లలు మూడు గంటలపాటు చదువుతారు. మూడు గంటలపాటు పని చేస్తారు. ఈ విధానాన్ని మద్రాసు రాష్ట్రంలోని 34 కేల ఎలిమెంటరీ స్కూళ్ళలో ఈ సంవత్సరంనుంచి ప్రవేశపెడతారు. ఇది వరకు మైనరు పంచాయితీలలో, ఇతర గ్రామాలలో మాత్రమే ఈ స్కీము ప్రవేశపెట్టాలని భావించబడింది.

రేడియో

జూన్ : 17 బుధవారం

విజయవాడ (357.1 మీటర్లలో)

ఉదయము : 7-0 (తె. వా); 7-15 మద్రాసు వలె; 7-30 మద్రాసు వలె; 8-0 (ఆం. వా); మధ్యాహ్నం : 1-0 మద్రాసు వలె; 1-40 (హిం. వా); 1-50 (తె. వా); 2-0 మద్రాసు వలె; 2-10 హిందీపాఠం; 4-0 గానసుధ; సాయంత్రము: 5-30 ఈదర నాగరాజు 5-50 ఎస్. కనకారావు: సితార్; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణము; 6-15 సంగీత శిక్షణ; 6-30 గ్రామస్థుల కార్యక్రమము; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 కల్పలత; 7-45 స్వీయకవిత: 8-0 మధ్యవర్తి, 8-30 ఈదర నాగరాజు; 9-0 (ఆం. వా); 9-15 సరస్వతీరాణి 9-30 సమాప్తి.

మద్రాసు (బి) (270.3 మీటర్లలో)

ఉదయము : 7-0 (తె. వా); 7-15 డి. కె. పట్మమ్మాళ్; 7-30 వీణ; మధ్యాహ్నం : 12-0 శాస్త్రీయుల కార్యక్రమము; 12-30 వయొలిన్; 1-0 గీతమాలిక; 1-30 (ఆం. వా); 1-40 గీతమంజరి; 1-50 (తె. వా); 2-0 గోటువాద్యం; 2-10 హిందీపాఠము; 2-30 లలిత మహాత్మ్యం; 4-0 కె. అరుణాచలం; 4-30 పాశ్చాత్యసంగీతం; సాయంత్రము : 5-30 దినకరరావు; 6-15 టి. చౌడయ్య: వయొలిన్; 6-30 గ్రామస్థుల కార్యక్రమము; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 జంతుసమ్మేళనము; 7-45 అపూర్వరాగములు : మంగళ కైశికి ఈమని శంకరశాస్త్రి : ప్రసంగము; 8-0 విజయవాడ వలె; 8-30 లలిత; 9-30 సి. ఆర్. రంగనాథన్ : వేణువు; 10-0 రామనాటకం; 10-30 సమాప్తి.

హైద్రాబాదు (411.0 మీటర్లలో)

ఉదయము : 6-55 ప్రభాతగీతి; 7-0 (తె; వా); 7-15 శాస్త్రీయసంగీతము; 7-45 సహదేవసింగ్; 8-0 (ఆం. వా); 8-15 (హిం. వా); 8-30 మఖ్దూమ్ సలీమ్; 8-40 ఆంధ్రీన్ మాత్యూస్: వయొలిన్; 8-55 వై. యల్. సవాలే; మధ్యాహ్నం : 12-30 గీతమాలిక; 12-50 (మ. వా); 1-0 మాలికా పుష్పాలు; 1-10 నండూరి, కరుణశ్రీల గేయాలు; 1-25 నాదస్వరం; 1-40 ఎమ్. కృష్ణకుమారి; 1-50 (తె. వా); సాయంత్రం : 4-30 అవాంబచ్చో; 6-0 మఖ్దూమ్ సలీమ్; 6-10 స్థానిక ప్రకటనలు; 6-15 వై. ఎల్. సవాలే; 6-35 సహదేవ్ సింగ్; 6-45 గ్రామసీమ; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ; 7-45 (క. వా); 8-0 (ఉ. వా); 8-15 పల్లెటూరి పండులు; 8-30 శాస్త్రీయ సంగీతము; 9-0 (ఆం. వా); 9.15 ఆంగ్లంసంగీతం; 10-7 వై. ఎల్. సవాలే; 10-15 సమాప్తి.

కాంగ్రెస్ హామీలు నమ్మిన పేద ప్రజల దురవస్థ

జనగామ తాలూకా హరిజన రైతులపై సర్ ఛార్జీలు, వెట్టి చాకిరీలు

జనగామ, జూన్ 14.

బంజర్లను, పోరంబోకులను హరిజనులకు ఉచితంగా నేద్యం చేసుకోడానికి ఇస్తానని కాంగ్రెసు ఎన్నికలలో చేసిన వాగ్దానాన్ని తన ఇతర వాగ్దానాలన్నింటి లాగా గాలికి వదిలింది. వెట్టిని నిషేధిస్తూ చట్టం చేయడంతో ప్రజల కళ్లు తుడిచి, కార్యరూపంలో దానిని హుళక్కి చేసింది. హరిజనులకు ఇండ్ల స్థలాలు ఇస్తున్నామని మంత్రులు చేసిన వాగ్దానాలు నీళ్లుకారాయి.

నేడు జనగామ తాలూకాలో కాంగ్రెసు వాగ్దానాలు ఎంతగా పాలింపబడుతున్నాయో ఆ ప్రాంతాలలో పర్యటించి వచ్చిన శ్రీ ఎ. సోమయ్య ఇలా వ్రాస్తున్నారు.

జనరల్ ఎన్నికలలో శ్రీ బూర్గులవారు స్వయంగా గ్రామాలలో పర్యటించి బంచరాయి, పోరంబోకులు, వ్యవసాయం చేసుకోవచ్చని ప్రజలకు హామీయిచ్చి ఓట్లకొరకు విజ్ఞప్తి చేశారు.

కాని ఎన్నికల అనంతరం కాంగ్రెస్ తానిచ్చిన హామీలను బుట్టదాఖలు చేసింది. తెలంగాణా రైతాంగం చేసిన తీవ్ర ఆందోళన, అభ్యుదయ కాముక అసెంబ్లీ సభ్యుల పట్టుడి ఫలితంగా 100 కి 10 ఎకరాలు మినహాయించి చేసుకోవచ్చని తర్వాత ప్రకటించింది.

దీనిని అవకాశంగా తీసుకొని గ్రామాలలో పటేలు, పట్వారీలు, గిర్దావర్లు అంతకుముందు కాగుచేసుకొని భూములు త్రవ్వుకొన్నవారిని సహితం తొలగిస్తామని బెదిరించి లంచాలు గుంజడం, యివ్వనివారిపై సర్‌చార్జీలు విధించడం, తొలగించడం జరుగుతూంది.

ఇక 10 ఎకరాలు మినహాయించి వ్యవసాయానికి యివ్వాలన్నదైనా అమలుజరిగిందాఅంటే అదీలేదు. గ్రామ పటేలుపట్వారీలకు, గిర్దావర్లకులంచాలు చెల్లిస్తేతప్ప బంచరాయి, పోరంబాకులు చేసుకోవడానికి వీలులేదు.

3-4 సంవత్సరాలనుండి చేస్తున్న వారికి సహితం పట్టాలివ్వకుండా విపరీతమైన సర్‌చార్జీలు విధిస్తున్నారు. విత్తనాలుసహితం పండని ఈరోజుల్లో సర్‌చార్జీలు విధించి భార్యాపిల్లల పుస్తెపోసులు అమ్మించి వసూలు చేస్తున్నారు.

వినూరులో గత సంవత్సరం 50 హరిజన కుటుంబాలువెళ్ళి మొరపెట్టుకుంటే గిర్దావరు స్వయంగా వెళ్ళి 60 ఎకరాలు బంచరాయి భూమిని చూపించాడు. ఏ ఆధారంలేని ఆ హరిజనులు కొండంత ఆశతో చెట్లుకొట్టి సాగు భూమిగాచేసి కొన్ని విత్తనాలు వేశారు. తీరా పైరు ఎక్కివచ్చాక ఆ హరిజనుల పైర్లను సహితం పశువులతో మేపించారు.

పైర్లుమేపించారు

విప్పగూడెంలో 50 - 60 మంది హరిజనులు చెట్లుకొట్టి భూమిని సాగుచేసుకున్న తర్వాత భూములపైకి వెళ్ళకూడదని బెదరించి ఎంతోకష్టపడి ఫలిత మనుభవిస్తామని ఆశించిన ఆ 60 కుటుంబాల హరిజనుల తొలగించారు. వారు కూటికిలేక ఉపవాసాలతో అల్లల్లాడుతున్నారు - ఇదేవిధంగా అనేక గ్రామాలలో చెట్లుకొట్టుకొని సాగు లాయకు భూమిగా చేసుకున్న తర్వాత తొలగించడం, వేసిన పైర్లను మేపించడం జరిగింది.

సముద్రాలలో 10, 15 మంది హరిజనులు 3 సంవత్సరాలనుండి చేస్తున్న బంచరాయి, పోరంబోకులకు పట్టాలివ్వకుండా విపరీతమైన సర్‌చార్జీలు విధించి నానా అవస్థలకు గురిచేస్తున్నారు. ఇదే విధంగా కడివెండిలో 100 కుటుంబాలవారు 2 సంవత్సరాల నుండి చేస్తున్న బంచరాయి భూములకు పట్టాలివ్వకుండా బెదిరించి ఇంతవరకు సర్‌చార్జీలు విధిస్తూ వచ్చారు. ఈ సంవత్సరం కూడా సర్‌చార్జీలు విధిస్తామని, తొలగిస్తామని బెదిరించి అక్కడి పట్వారి, గిర్దావరులు లంచాలిస్తేనే పట్టాలిప్పిస్తామని విపరీతమైన లంచాలు గుంజుతున్నారు.

ప్రభుత్వం ఒకవైపున బంచరాయి పోరంబోకులు చేసుకోవచ్చని పట్టా ప్రకటించిన తర్వాత కూడా అధికార్లు లంచగొండి తనం, సర్‌చార్జీలు విధించడం, చెట్లుగొట్టి సాగులాయకు చేసుకున్న తర్వాత కూడా తొలగించడం, వేసిన పైర్లను మేపించడం జరిగింది. కాని ప్రభుత్వం మౌనం వహించింది. ఇది అన్యాయం.

హరిజనులకు యిండ్ల వసతులు

యిండ్లకు స్థలం లేక బాధపడుతున్న హరిజనులకు యిండ్ల స్థలాలకు వసతులు కల్పిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. రెవిన్యూ మంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డి ఏప్రిల్ 30 వ తేదీన జనగామ మాధ్యమిక పాఠశాల స్కూలు డే సందర్భంలో ఉపన్యసిస్తూ హరిజనులు యిండ్లు నేనుకోవచ్చని ఈ క్రిందివిధంగా స్పష్టీకరించారు.

"హరిజనులు ఇండ్లు వేసుకొనుటకు వేచియుండనవసరంలేదు. ప్రస్తుత చట్ట ప్రకారం ఊరిప్రక్కగా పోరంబోకు భూరజుఖాత, బంచరాయి, లేక ఎవరిదేని పట్టా అయినప్పటికి స్థానికాధికారులు ఇండ్లకు అనువైన భూమి అని తలచినచో తప్పనిసరిగా ఇండ్లు వేసుకొనుటకు అనుజ్ఞ లభించును. ఆఫీసులలో పనులు తరువాత జరుగును.

పై ఉపన్యాసంలో ప్రకటించినట్లు ఏ స్థానికాధికార్లు కూడా హరిజనులకు ఇండ్ల వసతులు కలిగించాలని కోరరు. యిలాంటి స్థానికాధికార్లపైనే హరిజనులు ఆధార పడాలన్నమాట. ఆ ప్రకారం ఏ చిన్న గ్రామంలో హరిజనులకు ఇండ్ల స్థలాలు లభించలేదు. సరికదా, విప్పగూడెంలో హరిజనులు యిండ్లకు స్థలంలేక గుడిసెలలో నానా యిబ్బందులు పడుతూ భరించలేక తమ యిండ్లకు అనుకొనివున్న ఆ గ్రామ దేశముఖు ధర్మారావు పెరటిలో ఇండ్లు కట్టుకోవడానికి అనుమతి నివ్వాలని తహసీలుదారు

"ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమం స్వీకరిద్దాం!"

తణుకు సభలో శ్రీరాజేశ్వరరావు ఉద్బోధ

తణుకు, జూన్ 14

"కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమాన్ని మీరు ముందుంచాం. అందుకు ధనం ఎలా సమకూర్చుకోవాలో చెప్పాం. అందులో లోపాలుంటే చెప్పండి. ఇతర పార్టీ కార్యక్రమాలు గూడ చూడండి. ప్రజలకు ఆచరణలో ఏ కార్యక్రమం ఉపయోగపడుతుందో దానిని స్వీకరిద్దాం" అని శ్రీ చండ్ర రాజేశ్వరరావుగారు నేడు ఆంధ్ర కమ్యూనిస్టు మహాసభ బహిరంగ సభలో ఉద్ఘాటించారు.

ఆంధ్ర కమ్యూనిస్టుపార్టీ రేవ మహాసభలో చేయబడిన తీర్మానాలను వివరించుతూ శ్రీ రాజేశ్వరరావుగారు యిలా ఉపన్యసించారు:

"కమ్యూనిస్టుపార్టీ మహాసభకు విరాళాలిచ్చి, యితర విధాలైన తోడ్పాటు యిచ్చిన తణుకు ప్రజలకు కమ్యూనిస్టుపార్టీతరపున ప్రత్యేకమంగా అభినందనలు తెలుపుతున్నా.

గత నిర్బంధకాలంలో కమ్యూనిస్టుపార్టీ అగ్నిపరీక్షకు నిలబడగలిగిందంటే మీరందరూ "కంటికి పాపవలె" కమ్యూనిస్టుపార్టీని కాపాడినందువల్లనే. కమ్యూనిస్టుపార్టీ తిరిగి బయటపడగానే ఎన్నికల్లో కాంగ్రెసును ఓడించి కమ్యూనిస్టులను గెలిపించినందుకు మీ కందరికీ కమ్యూనిస్టుపార్టీ తరపున అభినందనలు తెలుపుతున్నా.

కమ్యూనిస్టుపార్టీ. ఆంధ్రదేశంలో పుట్టి 20 సంవత్సరాలు కడచింది. 1934 లో ఆంధ్రలో కమ్యూనిస్టుపార్టీకి శ్రీ సుందరయ్యగారు శంకుస్థాపన చేశారు. వారు కాంగ్రెసు ఉద్యమంలో పాల్గొన్నారు. ఆంధ్రకమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ మద్దుకూరి చంద్రశేఖరరావు, మాజీల్లాలోని ఉద్దరాజు రామం మొదలుగాగల కమ్యూనిస్టు నాయకులు కాంగ్రెసు ఉద్యమంలో పాల్గొని స్వాతంత్ర్య ఉద్యమాన్ని ముందుకు తీసుకొని వెళ్ళటానికి తోడ్పడ్డారు.

స్వాధ్యాయంమీదనే కమ్యూనిస్టుపార్టీ పుట్టింది. పెరిగింది. సుందరయ్యగారు ధనికకుటుంబంలో పుట్టారు. సుందరయ్యగారు బస్తా 2-8-0 అమ్మిన రోజులలో ఆస్తి నంతటినీ అమ్మి పదివేల రూపాయలు యిచ్చి కమ్యూనిస్టుపార్టీకి నీరుపోసి పెంచారు.

తెలంగాణా ఉద్యమం

తెలంగాణాలో 1940 నుండి కమ్యూనిస్టు ఉద్యమం ప్రారంభమైంది. అక్కడి ప్రజలపై ఘోరకృత్యాలు నేకరుజరుపబడుతున్నాయి. ఆంధ్ర స్త్రీల మానం హరించడం, ప్రజలను కిడియకు తినడంవంటి ఘోరకృత్యాలు సాగించుతుంటే కమ్యూనిస్టులు ఆయుధాలు పుచ్చుకుని నిజాం - రజాకార్లపై పోరాడారు. కాంగ్రెసువారు తెలంగాణా నుండి పారిపోయి బెజవాడ మొదలైనచోట్ల హోటళ్ళలో మకాంపెట్టి ప్రకటనలు చేయుచూగారు. ఆ రోజుల్లో కాంగ్రెసువారు కమ్యూనిస్టులు సాగించింది హింసాకాండ అనలేదు. కాని నెహ్రూ సైన్యాలు తెలంగాణా ప్రవేశించాక కమ్యూనిస్టుపార్టీ హింసాకాండ సాగించుతున్నదని నిందించారు.

కమ్యూనిస్టులు భూమిలున్న కేశముఖులు, జాగీర్దారుల నుండి వేలాది ఎకరాలను తీసుకుని ప్రజలకు పంచారు. కాని నెహ్రూ సైన్యాలు వచ్చి ఆ భూములను తిరిగి భూస్వాములకు ఇప్పించారు. కమ్యూనిస్టులు ఆయుధాలు పుచ్చుకుని భూములు పంచినా కనే కాంగ్రెసువారు భూదాన యజ్ఞాన్ని ప్రారంభించారు. భూస్వాములను ఒప్పించి భూములను రైతులకు యిప్పించుతారట. పనికిరాని భూములను తగాదాల్లోవున్న భూములను కొంతమందికి పంచుతున్నారు. "గాలికి పోయే నేలపిండి కృష్ణార్పణం" అన్నట్లు చేస్తున్నారు. కమ్యూనిస్టులు పోరాటం సాగించుకుముందు. కాంగ్రెసువారికి రైతులకు భూములు యివ్వాలనే విషయమే జ్ఞప్తికి రాలేదు. భారతదేశ ప్రజలందరికీ భూమి సమస్య ఎలా పరిష్కరించుకోవాలో తెలంగాణా పోరాటం చూపింది.

ఆంధ్రరాష్ట్రాన్ని కూడా ఎలా నాశనం చేయాలనుకుంటున్నారో? ఆంధ్ర రాష్ట్రాన్ని ఎలా నడుపుకోవాలి? అని చర్చించాం. అని ప్రజలముందుంచగా కమ్యూనిస్టుపార్టీవారు అనుచేతిలో వైకుంఠం చూపిస్తానని నిందించుచున్నారు కాంగ్రెసువారు. కమ్యూనిస్టులు అధికారులోకివస్తే మాత్రం యీ నియోగాన్ని, తిండికొరతను పరిష్కరించలేరా అని కాంగ్రెసువారు అడుగుతున్నారు.

మా కార్యక్రమం

ఆంధ్ర కమ్యూనిస్టుపార్టీ ఒక కార్యక్రమాన్ని ప్రజల ముందుంచింది. రాయలసీమలో నడులున్నాయి. రాయలసీమకు ఉపయోగపడే గండికోట, కడప - కర్నూలు కాలువ, మున్నగు ప్రాజెక్టులు కట్టాలని కమ్యూనిస్టుపార్టీ చెప్పింది. కరువుకాటకాలనుండి రాయలసీమ బయటపడటానికి రాయలసీమ ప్రాజెక్టులకు ప్రాధాన్యత యివ్వాలని చెప్పింది. మద్యనిషేధాన్ని రద్దు చేసి ఆ డబ్బుతో రాయలసీమలోని ప్రాజెక్టులను నిర్మించి అక్కడ కరువు కాటకాలను నిర్మూలించాలని కోరాం. కృష్ణా - గోదావరుల నీటితో ఆంధ్రభూమిని బంగారు భూమిచేయాలని కోరాం.

కేంద్రప్రభుత్వం సాలీనా 400 కోట్ల రూపాయలు ఖర్చుపెడుతూంటే అందులో రూ. 200 కోట్లు మిలిటరీకి ఖర్చుపెడుతున్నది. ఈ మిలిటరీపై ఖర్చును తగ్గిస్తే ఆ ధనంతో ప్రాజెక్టులు కట్టవచ్చునని చెప్పాము.

పరిశ్రమలు పెంపొందించాలని కమ్యూనిస్టుపార్టీ కోరుతున్నది. పిన్నరెట్ల పరిశ్రమపెట్టి ఆంధ్ర దేశంలోని పొగాకు పంటను, బట్టల మిల్లులు పెట్టి పత్తిని ఉపయోగించుకోవాలని చెబుతున్నాం.

కాలు విధానం దుర్భరంగావున్నది. 18 బస్తాలు పండితే 16 బస్తాలు తీసుకుంటున్నారు. కౌలు బకాయి పడితే కౌలుదారు పశువులను ఆస్తులను స్వాధీనం చేసుకోవడం జరుగుతున్నది. ఇంత భారమైన కౌలును తగ్గించాలని, కౌలుదారులకు జీరాయితీ హక్కు ఇచ్చి వారు భూములనుంచి తొలగించబడకుండా రక్షణ యివ్వాలని కమ్యూనిస్టుపార్టీ కోరుతున్నది. అప్పుల భారాన్ని తగ్గించాలని కోరుతున్నది. బంజరు భూములను వ్యవసాయ కూలీలకు ఉచితంగా యివ్వాలని కోరుతున్నది.

"రాజకీయ బాధితులు"

అస్తులున్న కాంగ్రెసు నాయకులు రాజకీయ బాధితులని పేరు చెప్పుకొని 15, 20ఎకరాలు తీసుకోవడం జరిగింది. మా జిల్లాలో రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి అల్లూరి సత్యనారాయణ రాజు పూడిలో పాటిమట్టిని దఖలుచేసుకోడం జరిగింది. ఆయన ఎన్నికల్లో ఓడిపోయాక కమ్యూనిస్టు శాసనసభ్యులు గుట్టుబయలుచేస్తే ప్రభుత్వం ఆ ఆర్డరును రద్దుచేసింది.

రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షుడు నీలం సంజీవరెడ్డిగారు అస్తిపరుడైనా 15 ఎకరాల భూమిని రాజకీయ బాధితుడుగా వాళ్ళు పరుచుకున్నాడు.

కాంగ్రెసు-కృషికార్ లోక్ పార్టీ-ప్రజా సోషలిస్టులు కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా కలిశారు అంటున్నారు. వారు మంచికే కలిస్తే మంచిదే. కాని వీరంతా కలిసింది దోపిడీచేసి పంచుకోడానికి. రాజధాని కర్నూలులో జరిగితే విశాఖవారు 600 మైళ్ళు వెళ్ళాలి. హైకోర్టు విశాఖలో పెడితే రాయలసీమవారు 600 మైళ్ళు వెళ్ళాలి. మధ్యవారు యిటు 300 మైళ్ళు, అటు 300 మైళ్ళు వెళ్ళాలి. మనాంధ్ర సీమను ఎలా సమాన దృష్టిలో పని చేశారో అన్నాడు ఒక కాంగ్రెసు వాది ఈ మధ్య.

ఇదివరకు మద్గురు విడి విడిగా ఉండడంవల్ల ఓడిపోయారట. ఇప్పుడు ముగ్గురుకలసి ఓడిపోతారట. కాంగ్రెసు పార్టీ ఎంతహీనస్థితికి దిగజారిపోయిందీ కాంగ్రెసుకు పలుకుబడివున్న బళ్లారిలోనే కాంగ్రెసు అభ్యర్థి సీతారామరెడ్డిగారు 40 వేల ఓట్లతో ఓడిపోయారు.

కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమాన్ని మీరు ముందుంచాం. దానికి కావాల్సిన ధనం యెలా సమకూర్చుకోవాలో చెప్పాం. అందులో లోపాలు యేమైనా వుంటే చెప్పండి. ఇతరపార్టీల కార్యక్రమాలలోని లోట్లను గూర్చి గూడ చెప్పండి. ఎవరికార్యక్రమమైనా ప్రజలకు ఆచరణలో ఉపయోగపడుతుందా లేదా అనేదే గీటురాయి.

తెలంగాణాలో 36 మందికి ఉరిశిక్షలు విధించబడ్డాయి. రజాకార్ల మీద పోలీసుచర్యకు వారికి ఉరిశిక్ష విధించబడ్డది. సభలు జరుపుకోడానికి కూడా వీలులేకపోతున్నది.

నిర్బంధాన్ని ఉపసంహరించుకోమని, కేసులను ఉపసంహరించుకోమని, ఉరిశిక్షలు రద్దుచేయమని మేం తీర్మానించాం. ఆంధ్రలోని రాజకీయ ఖైదీలను విడుదలచేయాలని తీర్మానించాం. ఆంధ్ర రాష్ట్రం కావాలన్నందుకు కాంగ్రెసు ప్రభుత్వం కొంతమంది మీద కేసులు పెట్టింది. ఈ కేసు లుపసంహరించుకోవాలని కోరాం."

యుద్ధం మూలంగా కొరియాలో విపరీత నష్టాలు

లండన్, జూన్ 14

రేపు తొమ్మిదిన్నరకు అమెరికా, ఉత్తర కొరియా ప్రతినిధులు కలుస్తారని ఆఖరి వివరాలను చర్చించడానికి ఉద్యోగులు కూడా వేరే సమావేశమవుతారని నమ్మదగిన వార్తా సంస్థ తెలియజేసింది.

ఇప్పుడు జరుగుతున్న సమావేశాన్ని బట్టి ఒడంబడిక కుదిరిన్నట్లేనని భావించబడుతుంది. లేకపోతే యుద్ధ విరామ సంధి జరగవచ్చు.

యుద్ధ విరమణ సంధి కనుచూపు మేరల్లో ఉండగా కొరియా యుద్ధ ఫలితాలను సమీక్షించితే, దాని స్థితి అత్యంత శోచనీయంగా వుంది.

యుద్ధంవల్ల రోజూ లక్షలాది పౌండ్ల డబ్బు ఖర్చయింది లక్షలాది ప్రజలకు దౌర్భాగ్యస్థితి కల్గింది.

సుమారు నలభై లక్షలమంది ఒక దక్షిణ కొరియాలోనే యుద్ధంవల్లకల్గిన సమస్యలితాల మూలంగా మరణించారు.

ఒకకోటి మందికి కొంపా గోడూ లేకుండా పోయింది.

ఉత్తరకొరియా కూడ పట్టణాలు రహదారులు పూర్తిగా నాశనమయ్యాయి.

ఇక సైనికంగా చూస్తే, యుద్ధం జోరుగా లేకుండా ఉన్న ఈసంవత్సర ప్రారంభంలోనే రోజుకు 45 లక్షల పౌనులు ఖర్చుపెట్టింది. ఇది సైనికుల కయ్యే ఖర్చుగాకనే. బ్రిటన్ సైన్యాలు కొద్దిగానే వున్నా అది కూడా రోజుకు 50 వేల పౌనులు ఖర్చు పెడుతూంది.

మే నెలలోని అంచనాలను బట్టి యుద్ధంలోను ఇతరత్రా చనిపోయిన వారూ గాయపడ్డవారూ 23 లక్షల మనుషులే అయిదు వందలు వున్నారు.

ఉత్తరాది వారొక్కరే లక్షా ముప్పదివేల మంది నష్టపోయారు.

కాశ్మీర్ పురోభివృద్ధి

భారత, పాకిస్తాన్‌ల మిత్రత్వంపై ఆధారపడి వుందని షేక్ అబ్దుల్లా ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జూన్ 14

భారతదేశ, పాకిస్తాన్ ప్రధానమంత్రులమధ్య జరుగబోయే సమావేశం, ఫలప్రదం కాగలదనీ, వారి సంభాషణలు రెండుదేశాలమధ్య స్నేహసంబంధాలను నెలకొల్పగలవని తానాశిస్తున్నానని కాశ్మీర్ ప్రధానమంత్రి షేక్ అబ్దుల్లా "ఈదుల్ ఫితర్" (రంజాన్) పండుగ సందర్భంలో కావించిన తన బ్రాడ్‌కాస్టింగ్ ఉపన్యాసంలో పేర్కొన్నాడు.

భారతదేశ, పాకిస్తానుల పురోభివృద్ధిని తాను కాంక్షిస్తున్నానని, ఇరుగు పొరుగు దేశాలయిన ఈ రెండింటి మధ్య ఉద్రిక్త వాతావరణ మున్నపుడు కాశ్మీరులో ఎవరికీ మనశ్శాంతి చేకూరదనీ కాశ్మీర్ ప్రధాని షేక్అబ్దుల్లా భారతదేశ, పాకిస్తాన్ ప్రధానమంత్రుల సంప్రదింపులు ఫలప్రదం కావలెనని కాశ్మీర్ ప్రజలు ప్రార్థించవలెనని కోరుతూ, యింకా యిలా అన్నారు:

కాశ్మీర్ పురోభివృద్ధి

"కాశ్మీర్ పురోభివృద్ధి, భారతదేశ, పాకిస్తాన్‌ల అన్యోన్య సహకారాలమీదను, మిత్రత్వంపైన ఆధారపడి వుంది. భారతదేశ, పాకిస్తాన్‌ల మధ్యవున్న రాజకీయ వాతావరణం వైరుధ్యమయిన పిదప, కాశ్మీర్ సమస్య ఏవిధంగా పరిష్కరింపబడ బోతున్నదని పెక్కుమంది ప్రశ్నిస్తున్నారు. ఈ ప్రశ్న నన్నిదివరకే కొంతమంది అడిగారు. 47 వ సం॥ సెప్టెంబర్‌లో, కాశ్మీర్ సమస్యా పరిష్కారానికై నేనొక మార్గాన్ని సూచించాను. అదే నేటికీ కాశ్మీర్ సమస్యా పరిష్కృతికి మార్గమని, అది ఒక్కటే ప్రజాస్వామిక పరిష్కార సూత్రమని, నేనిప్పటికీ విశ్వసిస్తున్నాను.

ప్రజల నిర్ణయం

ఈ అయిదు సంవత్సరాల కాలంలోను నిరంతరత్వ పద్ధతిని కాశ్మీర్ తుదముట్టించగలిగింది. ప్రస్తుతం అధికారమంతా, ప్రజల హస్తగతమయింది. ఎట్టి భయ సందేహాలు లేకుండా, స్వేచ్ఛా మనస్కులై కాశ్మీర్ ప్రజలు, తమ భవిష్యత్తును నిర్ధారించుకునే అవకాశాన్ని కల్పించడమే, ప్రస్తుతం అభిలషించదగినదని" చెబుతూ కాశ్మీర్ ప్రధాని, తాను 47 లో సూచించిన సమస్యా పరిష్కారమార్గాన్ని విడు సంవత్సరాల సంభాషణానంతరం, పాకిస్తాన్ యిప్పుడైనా ఆమోదించడం, తనకెంతో సంతోషకరమని పేర్కొన్నాడు.

బెదరింపులు, బలప్రయోగం తన ప్రయోజనాలను సెరవేర్చేందుకు, ఎందుకూ కొరగాకపోగా, పాకిస్తాన్ ప్రభుత్వం కాశ్మీర్ ప్రజల నిర్ణయమే తనకు నిస్సందేహంగా అంగీకృతమనీ, పాకిస్తాన్, ఐక్యరాజ్య సమితిలో ప్రకటించినది.

ఈ విధానాన్నే పాకిస్తాన్ 47 సం॥లో అంగీకరించి వుండవలసినదని ఆశించాను. అదే జరిగినట్లయితే భారతదేశ, పాకిస్తాన్, కాశ్మీర్ ప్రజలకు, ఈ విడు సంవత్సరాల కాలంలోను, ఎదుర్కొన్న కష్టాలు సంభవించి వుండేవి కావు."

కాశ్మీరు ప్రజల స్వాతంత్ర్యం

కాశ్మీర్ విధానం, తాను 47 సం॥లో ఈ నిర్బంధంనుండి విడుదల అయిన తరువాత కావించిన ప్రకటన కనుగుణంగానే వున్నదనీ, తానానాడు "విలీనీకరణకుముందు కాశ్మీర్ ప్రజల స్వతంత్రత" అనేనినాదాన్ని ఇచ్చాననీ, దాని అర్థం, కాశ్మీర్ ప్రజలు జేనిలో చేరవలెనో నిర్ణయించుకునేముందువారు నిరంకుశత్వపాలనా విధానంనుండి విముక్తిబడయాలనీ, ఈ దృష్ట్యా కాశ్మీర్ ఆంతరంగిక స్వాతంత్ర్యాన్ని సాధించుకునేందుకు తగిన తోడ్పాటు చేయవలసినదిగా ఇండియా - పాకిస్తాన్ అధికారులను తానిదివరలో అభ్యర్థించానని, తర్వాత కాశ్మీర్‌లో శాంతియుతవాతావరణాన్ని కల్పించి ప్రజలు, తాము పాకిస్తాన్‌లో చేరదలచుకున్నారో, లేక భారతదేశంలో విలీనీకరణ కాదలచుకున్నారో నిర్ణయించుకునే అవకాశమీయవలసినదిగా తాను కోరానని చెబుతూ కాశ్మీర్ ప్రధాని షేక్ అబ్దుల్లా యిలా అన్నారు:

"నా సూచనను భారతదేశం అంగీకరించింది. కాని ఆనాటి పాకిస్తాన్ పరిపాలకులు తమ బల ప్రయోగంపై విశ్వాసం కలవారై, దురదృష్టవశాత్తు కాశ్మీర్‌పైదాడి ప్రారంభించి ఆక్రమించుకోజూచారు. పాకిస్తాన్ అవలంబించిన ఈ జబర్దస్తి విధాన మెట్టి ఫలితాలను చేకూర్చినదో సుస్పష్టమే. కాశ్మీర్ సమస్య, ఇండియా, పాకిస్తాన్ సరిహద్దులను దాటి అంతర్జాతీయ సమస్యగా పరిణమించింది. ఇరుగు పొరుగు దేశాలయిన వీటిమధ్య స్నేహసంబంధాలను కల్పించడానికి ఎన్నో అవరోధాలు జనించాయి."

జనసంఘం ఆందోళనను గురించి ప్రస్తావిస్తూ కాశ్మీర్ ప్రధాని, జమ్మూలో బయలుదేర దీయబడిన ఆందోళన జనించిన సమస్యలను పరిష్కరించడానికి ఒకే ఒక వ్యక్తికి సాధ్యంకాదు. ఆందోళన చేస్తున్న ఈ సంఘాలన్నీ జమ్మూ, పూర్తిగ ఇండియాలో కలిసిపోవాలని కోరుతున్నాయి. భారత దేశ రాజ్యాంగ విధానాన్ని కాశ్మీర్ అనుసరించవలసినదిగా ఆందోళన కావిస్తున్నారు. ప్రజలలో అధిక సంఖ్యాకులు, భారతదేశంతో చేపోవాలనే నిబంధనలకు మించి- మరేమీ వాంఛించడంలేదు,"

ఉత్తర కొరియాపై అమెరికా బాంబులు

లండన్, జూన్ 14

ఉత్తర కొరియా పట్టణాలపైన గ్రామాలపై "భయోత్పాతం కల్గించేదాడులను" అమెరికా కొనసాగించుతున్నదని సోవియట్ యూనియన్ వార్తాసంస్థ "టాస్" ఒక ప్రకటనలో, తెలియజేసింది. "నాపాం" బాంబులను కూడా ఉపయోగించినట్లు టాస్ ప్రకటించింది.

గోపాలన్ ప్రసంగం

(1 వ పేజీ తరువాయి)

సోవియట్‌లో కేరళకవి వల్లథోల్ రచనలు ప్రచురింపబడ్డాయి అని తెలియగానే నేను పాపకు కళ్ళగా పుస్తకాలు అన్నీ అయిపోయాయి అని చెప్పారు. పాల్ రాబ్సన్ పాట గ్రామఫోను రికార్డులు వచ్చాయని కొనుక్కుందామంటే అవి కూడ అతిత్వరలో అమ్ముడుపోయి గొరకడం దుర్లభమైంది. తూర్పుదాన్ రానూయణంహారిక్ చదోరచనలు అక్కడ రవ్యమానాలో అక్కడి ప్రజలకు అందుబాటేయబడ్డాయి. కొనుగోలుశక్తి విపరీతంగావుంది. మనదేశంలో కొనుగోలుశక్తి తక్కువగా వుండడంవల్ల పాపులలో జన సమ్మర్దం కనబడదు.

సోవియట్ యూనియన్‌లో చిన్న చిన్న సమిష్టి క్షేత్రాలన్నీ పెద్ద పెద్ద సమిష్టి క్షేత్రాలుగా మార్చబడుతున్నాయి. అలా పెద్ద క్షేత్రాలుగ మార్చబడటం వల్ల సోవియట్ రైతులు ట్రాక్టర్లు, నూర్చేయంత్రాలు వగైరా ఉపయోగించి ఆధునిక వ్యవసాయిక పద్ధతులవలంబించ గలుగుతున్నారు. తక్కువ శ్రమతో ఎక్కువ ఆదాయాన్ని సంపాదించుకోగలుగుతున్నారు. ఉత్పత్తి పెరుగుతున్నది.

చైనాలో సమిష్టి క్షేత్రాలు లేవు. కాని అక్కడ రైతులకు పరస్పర సహాయక సంఘాలు సహకార వ్యవసాయ సంఘాలు వున్నాయి. వివిధ దశల ద్వారా చైనా రైతులు క్రమేణా సమిష్టి క్షేత్రాల పద్ధతికి పురోగమించుతున్నారు.

ఈవిధంగా ప్రజల ఆదాయం పెరుగుతుండటం వల్లనే సోవియట్ ప్రభుత్వం బ్రహ్మాండమైన వోల్గా - డాన్ కాలువవంటి ప్రాజెక్టులను నిర్మించగలిగింది. మహానదుల మార్గాలను మళ్ళించి ఎడారులను పంట భూములుగ మార్చుతున్నది. అందువల్ల రాయలసీమవంటి కరువు ప్రాంతాలులేకుండా చేసుకో గలుగుతున్నారు.

ఆంధ్ర ప్రజలు పోరాడి ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించుకోగలిగారు. ఆంధ్రలో కాంగ్రెసు-ప్రజాసోషలిస్టులు అభివృద్ధినిరోధక కూటమిగా ఏర్పడ్డారు. తిరువాన్కూరు - కొచ్చిన్ సంస్థానంలో కమ్యూనిస్టు వ్యతిరేక సంఘటన ఏర్పరచబడ్డది. కాంగ్రెసు మంత్రులు యీ సంఘటనకు ప్రారంభోత్సవాలు జరుపుతున్నారు.

ఆంధ్ర ప్రజల కర్తవ్యం

ఆంధ్రులు విశాలాంధ్ర కొరకు పోరాడాలి. నవవైనాలోవలె నిరుద్యోగాన్ని, కరువు కాటకాలను పరిష్కరించ కలిగి ప్రజలకు సుఖ జీవితాన్ని కల్పించ గలిగే విశాలాంధ్ర ఏర్పరచుకోవాలి. ఆంధ్రులు చూపిన ఆదర్శాన్ననుసరించి కేరళ ప్రజలు ఐక్య కేరళ కొరకు, కర్నాటక ప్రజలు కర్నాటక రాష్ట్రం కొరకు పోరాడుతున్నారు.

రైతులు ఐక్య పోరాటాలు సాగించకపోతే భూసంస్కరణలు సాధించలేరు. ప్రభుత్వం కర్నూలులో రాజధాని నేర్పరిచి రాజధాని సమస్యపై ప్రజలు కొట్టుకుచావాలనీ, ప్రజలనుండి అసలు సమస్యలను మరుగుపరచాలని కృషి చేస్తున్నది. కాని ఆంధ్ర ప్రజలు ప్రభుత్వ కుట్రలను భగ్నపరచి సస్యశ్యామలమయిన విశాలాంధ్ర యేర్పరచుకోగలుగుతారు. ఆంధ్ర ప్రజలకు మహత్తరమైన చరిత్ర వుంది. ఆంధ్ర మృతవీరుల త్యాగాలు, ఆంధ్ర ప్రజలు సాగించిన పోరాటాలు యితర రాష్ట్రాల ప్రజలకు ఆదర్శప్రాయం కాగలవు."

యుద్ధ విరమణసంధి అంటే యుద్ధంఅంతమయిందనికాదట

అమెరికా సేనాని కుశృంక

సియోల్, జూన్ 14

"యుద్ధ విరామసంధి సుసాధ్యమనేది స్పష్టం. ఈ సంధి పొసగితే యుద్ధం అంతమొందటం సాధ్యం" అంటూ అష్టను సైన్యాధిపతి లెఫ్టినెంట్ జనరల్ మాక్స్‌వెల్ టేలర్, కొరియాలోని సైన్యాలకు తెలియజేశాడు.

"అయినా మనం మెలకువగా ఉండాలి. రాజకీయ చర్చలు భగ్నమయినా, శత్రువు యుద్ధవిరామసంధి మరతులను ఉల్లంఘించినా మనం యుద్ధానికి సిద్ధమైఉండాలి.

"యుద్ధ విరామసంధి అంటే నేయుద్ధం అంతమయిందని అర్థంకాదనే మొదట నేను చెప్పదలచింది. యుద్ధ విరామం అంటే యుద్ధంచేయుట వాయిదా వేయుటం - కాల్చుకోడం తాత్కాలికంగా ఆపివేయడం.

"అది శాశ్వత సంధికి దారితీయనూవచ్చు, లేకపోనూవచ్చు. యుద్ధవిరామం అంటే యుద్ధం అంతమవుకుండనే అర్థం లేదు."

యుద్ధ విరామ సంధిపై సంతకం చేశాక, రాజకీయ చర్చలు ప్రారంభమవుతాయని టేలర్ అన్నాడు. అవి ఎన్నాళ్ళు సాగుతాయో చెప్పలేమన్నాడు. ఈ లోగా అష్టమ సైన్యం యుద్ధ విరామసంధి మరతులకనుగుణ్యంగా ప్రవర్తించాలి. యుద్ధం తిరిగి కొనసాగదు అనేవరకు ఆయా స్థావరాలలో సైనికులు నిలిచి వుండాలి- అని టేలర్ అన్నాడు.

యుద్ధ విరామ సంధి మరతులను సైనికులు జాగ్రత్తగా అధ్యయనం చేయాలన్నాడు. ఎవరైనా సైనికులే విషయంలో పొరపాటు చేస్తే ఆబాధ్యత కమాండర్‌పై బడుతుందని అన్నాడు.

సింగ్మన్‌రీ ధోరణి మారిందా?

సియోల్, జూన్ 14

కొరియా యుద్ధ విరమణ సంధిపై సింగ్మన్‌రీ తీవ్రమైన చర్యలు తీసుకోడని అభిజ్ఞ వర్గాల వారంటున్నారు.

సంధి పత్రంపై సంతకాలకు అతడు అభ్యంతరం కల్గించడట. తన సైన్యాన్ని అమెరికా అధ్వర్యంక్రిందనే ఉంచుతాడట. దక్షిణకొరియా "చావో బ్రతుకో" అంటూ మంచూరియా సరిహద్దున యాలూ నదివరకూ దండయాత్ర సాగించబోదట.

అయితే, కొరియానంతను ఐక్యం చేయాలని సంధి మరతులకు తీవ్రమైన ప్రాతికూల్యం చూపినా, కొన్నాళ్ళు వేచివుండామని, తన సలహాదార్లతో సంప్రతించిన పిదప "రీ" నిశ్చయించుకొన్నాడట.

అయిన యుద్ధవిరామ సంధిలో దక్షిణ కొరియా సంతకంచేసే ప్రసక్తే లేదనీ, జనరల్ మార్క్ క్లార్క్ అందరి తరపున చేస్తాడనీ తెలుస్తుంది.

యుద్ధనౌకల కాపలా బాధ్యత తీసుకొంటున్న భారతదేశాన్ని ఎదిరించుతామన్న బెదరింపు కూడా ఇప్పుడు ఉపసంహరించుకుంటారు.

అయితే పైపీలకు నచ్చజెప్పడానికి వచ్చే ఉత్తరాది వారి ప్రతినిధులు వచ్చినపుడు వివిధ యువజనసంఘాలు తీవ్రమైన దొమ్మీలు జరుపుతాయట.

కొరియాలో ప్రదర్శనల నిషేధం

సియోల్, జూన్ 14

యుద్ధవిరమణకు వ్యతిరేక ప్రదర్శనలను నేటి నుండి రెండురోజులు నిషేధించుతున్నామని దక్షిణ కొరియా పోలీసులు చెప్పారు.

నిన్న ప్రదర్శనలలో 15 మంది పోలీసులను కొట్టారు కాబట్టి ఈ నిషేధం విధించ బడుతూంది అని అన్నారు.

నిషేధం అమలులో ఉండగాశాంతియుత ప్రదర్శనలు జరుపుతో వచ్చువన్న విషయాన్ని సూక్ష్మదర్శకు, ఇతర సంఘాలకు తెలియజేస్తామని అన్నారు

వాణీ కాలేజి

ఇన్నీస్‌పేట [స్థాపితం - 1928]

రాజమండ్రి

26 సంవత్సరాల బోధనానుభవము గల ఉపాధ్యాయులచే ఇం. యస్. యల్. సి, ఎస్. ఎస్. యల్. సి. బనారస్, ఆంధ్ర మెట్రిక్, ఆంధ్రా, అస్మీరు, బనారస్ ఇంటరు పరీక్షలకు పెర్సనల్ పోస్టల్ ట్యూషను యివ్వబడును. ప్యాసుకు పూచీ.

వివరాలకు:

4 అ. తపాలా బిళ్లలు పంపవలయును.

నగరంలో సినిమాలు 16—6—53

శ్రీదుర్గాకళామందిరం

పావుకారు

యన్. టి. రామారావు, జానకి

2 ఆటలు

శ్రీమారుతి సినిమా

తీన్‌బత్తీ చార్ రాస్తా

శశికళ, కరన్‌దివాన్, నిరూపరాయ్

దర్శకత్వం: శాంతారాం

3 ఆటలు

శ్రీ సరస్వతి

ఇన్‌స్పెక్టర్ (తెలుగు)

అంజలీదేవి, బాలచందర్, మన్మథం.

మూడు ఆటలు

శేష్ మహల్

అనార్కలీ (హిందీ)

బినాయక్, ప్రదీప్‌కుమార్

ముబారక్

3 ఆటలు

శ్రీ లీలామహల్

Two Days Only

Drums in the Deep South and

KIND LADY

మూడు ఆటలు

సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రచురణకర్త:— కాట్రగడ్డ రాజగోపాలరావు

ముద్రణ:— స్వతంత్ర కన్‌సర్న్ లిమిటెడ్‌వారి స్వతంత్ర ఆఫ్సెట్ ప్రింటర్స్: బకింగ్‌హాం పేట, విజయవాడ

సంపాదకవర్గం:— మద్దూరి చంద్రశేఖరరావు [బాధ్యత]

కందుకూరి వీరేశలింగం, కాట్రగడ్డ రాజగోపాలరావు

•విశాలాంధ్ర సీడెడ్ సైజాంధ్రలలో విజయయాత్ర సాగించుచున్న

అజంతా

కుంకుమభీమ

డైరెక్షన్. పి. సుబ్బారావు.

నిర్మాతలు: లక్ష్మీనారాయణ & సుబ్బారావు

త్వరలో ప్రదర్శనలో

15 రోజుల కిందట

SHARMA P.V.S.